


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 114 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 03-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## 'రేషన్ డీలర్లకు ఉపాధి కల్పిస్తున్నాం'



- ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఈ రోజు(జూన్ 1) నుంచి 15వ తేదీ వరకు రేషన్ షాపుల్లో సరుకులు పంపిణీ చేస్తున్నారు.
- ఈ క్రమంలో గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన రేషన్ వాహనాలను కూటమి ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే.

ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఈ రోజు(జూన్ 1) నుంచి 15వ తేదీ వరకు రేషన్ షాపుల్లో సరుకులు పంపిణీ చేస్తున్నారు. ఈ క్రమంలో మిగతా 2లో

## ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం ఇది

### వాళ్ళు చేసిన పిచ్చి చేష్టలు తీవ్రంగా ఖండిస్తున్నా

తిరుమలలో వైసీపీ మళ్లీ కుట్రలు మొదలు పెట్టింది: నారా లోకేశ్

ఒక పథకం ప్రకారం అచ్చారావుతో వైసీపీ పేటీఎం బ్యాచ్ డ్రామా ఆడించిందన్న మంత్రి నారా లోకేశ్

చైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలో టీటీడీ భక్తుల సౌకర్యాలకు పెద్ద పీట వేస్తూ నిరంతరం సేవలు అందిస్తోందని కితాబు

పవిత్ర తిరుమలపై తప్పుడు ప్రచారం చేసే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించిన లోకేశ్

గత ప్రభుత్వం ఖాళీగా వదిలివేసిన 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి తొలి



వాళ్లేమీ మారలేదు, వాళ్లేమీ మారరు కూడా అంటూ వైసీపీ కార్యకర్తలపై టీడీపీ నేత, మంత్రి లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ మాజీ మంత్రి ఇంట్లో శుభకార్యం సందర్భంగా వెళ్లిన అభిమానులు వైసీపీ జెండాలు చేతిలో పట్టుకుని సైకిల్‌ను తొక్కుతూ, దానిపై దాడి చేస్తూ హల్ చల్ చేశారు. ఈ వీడియోను లోకేష్ ట్విట్టర్‌లో షేర్ చేశారు. ఏ ముహూర్తాన సైకో అని పేరు పెట్టామో.. ఆ పేరును నిరంతరం సార్థకం చేసుకోవడానికి మిగతా 2లో

## జగన్, లోకేశ్ మధ్య వాదనలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉంది

### పదో తరగతి రీకౌంటింగ్‌పై జగన్, లోకేశ్ వాదనలు హాస్యాస్పదం

వైసీపీ హయాంలో రీకౌంటింగ్‌లో 20% మందికి అదనపు మార్కులు

కూటమి ప్రభుత్వంలో 30 వేల దరఖాస్తులకు 11 వేల మందికి ఫస్ట్ క్లాస్

ఇది ప్రభుత్వాల వైఫల్యమేనన్న ఏపీ కాంగ్రెస్ చీఫ్

అన్ని పేపర్లు ఉచితంగా రీవెరిఫికేషన్ చేయాలని డిమాండ్

ఫెయిలయింది విద్యార్థులు కాదు.. పేపర్లు సరిగ్గా దిద్దలేని వైసీపీ, కూటమి ప్రభుత్వాలు



పదో తరగతి పరీక్ష ఫలితాల రీకౌంటింగ్ విషయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్, ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మధ్య జరుగుతున్న వాదనలు "దెయ్యాలు వేదాలు వల్లించినట్లు" ఉన్నాయని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. మిగతా 2లో

## న్యాయస్థానంపై నమ్మకంతో ఆమె పోరాడుతోంది'



- 115 రోజులుగా వల్లభనేని వంశీని కూటమి ప్రభుత్వ పెద్దలు ఉద్దేశపూర్వకంగా జైల్లో ఉంచారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు.
- వంశీ మీద ఒక కేసు తర్వాత మరొకటి బనాయిస్తూ కక్ష సాధింపు చర్యలకు దిగారన్నారు.

కృష్ణాజిల్లా: 115 రోజులుగా వల్లభనేని వంశీని కూటమి ప్రభుత్వ పెద్దలు మిగతా 2లో

## సనాతన ధర్మాన్ని కించపరిస్తే

# చూస్తూ ఊరుకుంటారా?

### టీఎంసీ నేతలపై చర్యలేవి?

పశ్చిమ బెంగాల్ పోలీసుల తీరుపై పవన్ కల్యాణ్ ఆగ్రహం

సనాతన ధర్మాన్ని కించపరిచిన టీఎంసీ నేతలపై చర్యలు శూన్యం

సోషల్ మీడియా పోస్టుపై విద్యార్థిని అరెస్ట్ చేయడాన్ని ప్రస్తావించిన పవన్

మమతా బెనర్జీ 'చెత్త ధర్మం' వ్యాఖ్యలను గుర్తుచేసిన జనసేనాని

లౌకికవాదం అందరికీ సమానంగా వర్తించాలని హితవు

న్యాయం విషయంలో వివక్ష చూపొద్దని పవన్ డిమాండ్



సనాతన ధర్మాన్ని అపహాస్యం చేశారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) నేతలపై పశ్చిమ బెంగాల్ పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్

## మళ్లీ ప్రజలకు రేషన్ కష్టాలు ఎందుకు..?

'ప్రజల ఇంటికే అందుతున్న సేవలపై మీకు ఎందుకు కక్ష? మళ్లీ పేదలకు "రేషన్" కష్టాలు ఎందుకు తెస్తున్నారు..?'అని జగన్ ప్రశ్నించారు

పాత పద్ధతిలోనే రేషన్‌సరఫరా అమలు చేస్తుండడంపై ఈ రోజు వైఎస్ జగన్ స్పందించారు.

ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

ప్రభుత్వ సేవల డోర్‌డెలివరీ విధానాన్ని సమాధి చేయడం విజన్ అవుతుందా?



'ప్రజల ఇంటికే అందుతున్న సేవలపై మీకు ఎందుకు కక్ష? మళ్లీ పేదలకు "రేషన్" కష్టాలు ఎందుకు తెస్తున్నారు..?'అని జగన్ ప్రశ్నించారు.పాత పద్ధతిలోనే రేషన్‌సరఫరా అమలు చేస్తుండడంపై ఈ రోజు వైఎస్ జగన్ స్పందించారు.

## అంతా బాగానే ఉంటారు

కొందరి వీసాలు రద్దు చేస్తామని విదేశాంగ మంత్రి రూబియో గతంలో ప్రకటన

స్టూడెంట్ వీసా దరఖాస్తుదారుల ఆన్‌లైన్ కార్యకలాపాలపై అధికారుల నిశిత పరిశీలన

తమ విద్యార్థుల ప్రయోజనాలను కాపాడాలని అమెరికాను కోరిన చైనా



చైనా విద్యార్థుల వీసాల విషయంలో అమెరికా నుంచి భిన్నమైన సంకేతాలు వెలువడుతున్నాయి. చైనా విద్యార్థుల వీసాలపై దృష్టి సారిస్తామని అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఈ అంశంపై అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## చైనాతో పెట్టుకోవద్దు.. అమెరికాకు స్ట్రాంగ్ వార్నింగ్

అమెరికా, చైనా మధ్య మరోసారి మాటల యుద్ధం చోటుచేసుకుంది.



బీజింగ్: అమెరికా, చైనా మధ్య మరోసారి మాటల యుద్ధం చోటుచేసుకుంది. తాజాగా అమెరికాకు డ్రాగన్ చైనా గట్టి హెచ్చరికలు జారీ చేసింది. చైనాను అదుపు చేసేందుకు తైవాన్ విషయంలో అమెరికా తలదూర్చడం సరికాదని మిగతా 2లో

## మిస్ వరల్డ్ పోటీలను గ్రాండ్ సక్సెస్ చేశాం



- హైదరాబాద్ వేదికగా తెలంగాణ పర్యాటక ప్రమోషన్, సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించడమే లక్ష్యంగా నిర్వహించిన మిస్ వరల్డ్-2025 పోటీలు విజయవంతం కావడంపై పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు.

హైదరాబాద్ వేదికగా తెలంగాణ పర్యాటక ప్రమోషన్, సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించడమే లక్ష్యంగా నిర్వహించిన మిగతా 2లో

## కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేసేవాళ్లు

# ఏం తింటున్నరో?

### ఉత్తమ్‌వి అన్నీ ఉత్త మాటలే.. వందశాతం రుణమాఫీ ఎక్కడ?

### దేవుళ్లపై ఒట్టు వేసి రైతులను మోసగించిన ఘనుడు రేవంత్ రెడ్డి

### భామలను చూసేందుకు టైమ్ ఉంది కానీ.. బాధలు వినేందుకు టైమ్ లేదా

తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి వైఖరి విషయంలో మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు.

మార్పు మార్పు అంటూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఆయన ఏకంగా తెలంగాణ తల్లినే మార్చేశాడని ఫైర్ అయ్యారు.

ఉద్యమంలో స్ఫూర్తినిచ్చిన తల్లిని మార్చేశారని, ఉద్యమంలో ఒక తల్లి.. అధికారంలోకి వచ్చాక మరో తల్లి ఉంటుందా అని ప్రశ్నించారు.

ప్రభుత్వ అధికార చిహ్నంలో ఇదే రేవంత్ రెడ్డి ఓసారి కాకతీయ తోరణాన్ని తీస్తానంటాడని.. మరోసారి చార్మినార్ బొమ్మను లేపేస్తా అంటాడని ఆయన సెటైర్లు వేశారు.

అందాల పోటీలకు సీఎం రేవంత్ రెడ్డి ఐదు సార్లు అటెండ్ అయ్యాడని, అందాల భామలను చూసేందుకు టైమ్ ఉంది కానీ.. ఒక్కసారనా జిల్లాల్లో మార్కెట్ యార్డులకు వెళ్లి వడ్లు ఎందుకు కొనట్లేదని ప్రశ్నించేందుకు టైమ్ దొరకట్లేదా అని ధ్వజమెత్తారు.

జనుము, జీలుగు విత్తనాలు ఎందుకు దొరకడం లేదంటూ అన్నదాతల కష్టాలను అడిగి తెలుసుకునేందుకు సమయం లేదా అని అన్నారు.



తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి వైఖరి విషయంలో మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు.మార్పు మార్పు అంటూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఆయన ఏకంగా తెలంగాణ తల్లినే మార్చేశాడని మిగతా 2లో

## ప్రజల వద్దకు వెళ్లాలి.. మోదీ పాలనను వివరించాలి'



- ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో దేశంలోని ప్రజలకు నీతివంతమైన పాలన అందించామన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.
- 11 ఏళ్లుగా మోదీ పాలన అనేది ఎంతో పారదర్శకతతో సాగుతుందన్నారు.

హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో దేశంలోని ప్రజలకు నీతివంతమైన పాలన అందించామన్నారు మిగతా 2లో

# అంతా బాగానే ఉంటారు



డొనాల్డ్ ట్రంప్ స్పందన భిన్నంగా ఉంది. చైనా నుంచి వచ్చిన విద్యార్థులకు భరోసా కల్పిస్తూ ఆయన మీడియాతో మాట్లాడారు."అంతా బాగానే ఉంటారు. అంతా బాగానే జరుగుతుంది. వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికాలో విదేశీ విద్యార్థుల విషయంలో ప్రభుత్వం కఠినమైన విధానాలను అమలు చేస్తున్న నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.కొంతకాలం క్రితం, అమెరికాలో చదువుతున్న చైనా విద్యార్థుల్లో కొందరి వీసాలను రద్దు చేయనున్నట్లు విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో ప్రకటించారు. వారిలో చైనా కమ్యూనిస్టు పార్టీతో సంబంధాలున్నవారు కూడా ఉన్నారని ఆయన సామాజిక మాధ్యమం వేదికగా పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వ నిర్ణయంతో చైనా విద్యార్థుల్లో ఆందోళనలు వ్యక్తమయ్యాయి.మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను కూడా తాత్కాలికంగా నిలిపివేశారు. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వాలా వద్దా అనేది అంచనా వేయడానికి, వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను అధికారులు అన్ని మార్గాలను ఉపయోగించి నిశితంగా తనిఖీ చేయనున్నారు.ఈ పరిణామాలపై చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావోనింగ్ స్పందించారు. అంతర్జాతీయ విద్యార్థులతో పాటు చైనా విద్యార్థుల చట్టబద్ధమైన హక్కులు, వారి ప్రయోజనాలను కాపాడాలని అమెరికాను కోరుతున్నట్లు తెలిపారు. ఇరు దేశాల మధ్య విద్యా సంబంధిత విషయాల్లో ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని సూచించారు.

## చైనాతో పెట్టుకోవద్దు.. అమెరికాకు స్ట్రాంగ్ వార్నింగ్

ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఇందులో మూడో దేశం జోక్యం చేసుకోవడం తగదని వార్నింగ్ ఇచ్చింది.చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. తైవాన్ అంశాన్ని హెగ్సెత్ ప్రస్తావించడం కరెక్ట్ కాదు. చైనాను అదుపు చేసేందుకు తైవాన్ సమస్యను అమెరికా తీసుకురావడం సరికాదు. తైవాన్ అంశం చైనా అంతర్గత వ్యవహారం. ఇందులో మూడో దేశం జోక్యం మానుకోవాలి. నిప్పుతో ఆడుకోవద్దంటూ అమెరికాకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.ఇక, అంతకుముందు అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ సింగపూర్‌లో జరిగిన అంతర్జాతీయ భద్రతా సదస్సుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెగ్సెత్ మాట్లాడుతూ.. భౌగోళిక, సముద్ర వివాదాల పరిష్కారంతో పాటు తైవాన్ విషయంలో చైనా ఏకపక్షంగా వ్యవహరిస్తోందన్నారు. భవిష్యత్తులో ఆ దేశం నుంచి వచ్చే ముప్పును.. ముఖ్యంగా తైవాన్‌పై దాని దూకుడు ప్రదర్శనను ఎదుర్కోవడానికి అమెరికా.. విదేశాల్లో తన రక్షణను బలోపేతం చేస్తోందన్నారు.ఇదే సమయంలో తైవాన్‌ను స్వాధీనం చేసుకోవడానికి చైనా దాని చుట్టూ సముద్రజలాల్లో యుద్ధ విమాన వాహక నౌకలను మోహరిస్తూ బెదిరింపులకు పాల్పడుతోందని పేర్కొన్నారు. లాటిన్ అమెరికాపైనా చైనా కన్నేసిందనీ.. పనామా కాలువపై తన ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు కృషి చేస్తోందని చెప్పారు. చైనా నుంచి ఆర్థిక, సైనిక ఒత్తిళ్లను ఎదుర్కొంటున్న ఇండో పసిఫిక్ ప్రాంత మిత్రదేశాలను గాలికి వదిలేయలేం. ఆయా దేశాలు తమ రక్షణ వ్యయాన్ని పెంచుకోవాలి. చైనా దూకుడు ప్రదర్శిస్తే అమెరికా దాన్ని అడ్డుకుంటుంది అని చెప్పుకొచ్చారు. దీనికి చైనా కౌంటర్ ఇచ్చింది.

## 'రేషన్ డీలర్లకు ఉపాధి కల్పిస్తున్నాం'

గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన రేషన్ వాహనాలను కూటమి ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే.ఈ తరుణంలో రేషన్ షాపులు ప్రారంభించి అర్హులైన లబ్ధిదారులకు సరుకులు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ముందుకు వెళ్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలో రేషన్ షాపును ప్రారంభించి, కార్డుదారులకు నిత్యావసర వస్తువులు సరఫరా చేశారు.ఈ క్రమంలో మంత్రి మాట్లాడుతూ.. రేషన్ వాహనాలపై ప్రజలు, రేషన్ డీలర్ల నుంచి అనేక రకాలైన ఫిర్యాదులు రావడం, బియ్యం పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలు వచ్చాయని తెలిపారు. వ్యాన్ వచ్చే వరకు పనులు మానుకుని కూర్చుంటున్నామని ప్రజలు చెప్పిన నేపథ్యంలో రేషన్ షాపుల్లోనే సరుకులు అందించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. వాహనాల కారణంగా ఏ విధంగా బియ్యం పక్కదారి పడుతోందో కాకినాడ పోర్టులో బియ్యం దందా బయటపెట్టాం. ప్రజలు ఎప్పుడు కావాలంటే అప్పుడు షాపుకు వెళ్లి సరుకులు తెచ్చుకునే వెసులుబాటు కల్పించినట్లు మంత్రి తెలియజేశారు.అదే సమయంలో దగ్గరలో ఏ షాప్ ఉంటే ఆ షాపులో రేషన్ తీసుకునే అవకాశం కల్పించాం. ప్రతి ఒక్కరికి 5 కిలోల బియ్యం, అర కిలో పంచదార, కిలో కందిపప్పు అందిస్తున్నాం. 65 సంవత్సరాలు దాటిన వారికి ఇంటి వద్దకే రేషన్ అందించనున్నాం. రాష్ట్రంలో 1.47 కోట్ల కార్డులున్నాయి. రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులకు సులువైన మార్గం రూపొందించమని మంత్రి తెలిపారు. వాట్సప్ ద్వారానే కార్డుల్లో మార్పులు చేసుకోవచ్చు. గత ఐదేళ్లు పడిన అవస్థలు పడకుండా చూసుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం నడుచుకుంటుంది. బియ్యానికి బదులు చిరుధాన్యాలు అందించేలా కూడా సన్నాహాలు చేస్తున్నాం. ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## న్యాయస్థానంపై నమ్మకంతో ఆమె పోరాడుతోంది'

ఉద్దేశపూర్వకంగా జైల్లో ఉంచారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. వంశీ మీద ఒక కేసు తర్వాత మరొకటి బనాయిస్తూ కక్ష సాధింపు చర్యలకు దిగారన్నారు. చంద్రబాబు,లోకేష్ యముడిపాత్రలో ఉంటే సతీ సావిత్రిలాగా వంశీని ఆయన భార్య కాపాడుకుంటోందన్నారు పేర్ని నాని. న్యాయస్థానంపై నమ్మకంతో ఆమె పోరాడుతోందని పేర్ని నాని తెలిపారు. వంశీ బయటకు రావడం, గన్నవరం ప్రతి గడపకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఎప్పటికీ గన్నవరం నియోజకవర్గానికి వంశీనే నాయకత్వం వహిస్తారన్నారు పేర్ని నాని. కృష్ణా జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్వర్యంలో ' వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఇందులో మాజీ మంత్రి పేర్ని నాని, మాజీ ఎమ్మెల్యేలు సింహాద్రి రమేష్ బాబు,కైలే అనిల్ కుమార్ , మచిలీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త పేర్ని కిట్టు,పెడన వైసీపీ ఇంఛార్జి ఉప్పాల రాము, పెనమలూరు వైఎస్సార్‌సీపీ ఇంఛార్జి దేవభక్తుని చక్రవర్తి , గుడివాడ, గన్నవరం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ.. 'అధికార మదం చూపించుకోవాలనే వంశీపై తప్పుడు ఆలోచనతో కేసుల మీద కేసులు పెట్టారు. 14 ఏళ్ల క్రితం వంశీ తనకు అన్యాయం చేశారని ఒకరు. 9 ఏళ్ల క్రితం వంశీ తనకు అన్యాయం చేశారని ఒకరు. వంశీ మీద ఒక కేసు తర్వాత మరో తప్పుడు కేసు బనాయిస్తున్నారు. దేవుడున్నాడు...న్యాయస్థానాల్లో న్యాయం దొరుకుతుందని ఆశతో ఉన్నాం.ఎన్ని తప్పుడు కేసులుపెట్టినా అంతిమంగా న్యాయం దొరుకుతుంది పోరాడుతున్నాం. చంద్రబాబు, లోకేష్ మానవత్వాన్ని మరిచి దిగజారి వ్యవహరిస్తున్నారు. ఆరోగ్యం క్షీణించి వంశీని ఏదోఒకటి చేయాలని చూస్తున్నారు. చంద్రబాబు అరెస్ట్ అవ్వగానే అనారోగ్యం వస్తుంది. అచ్చెన్నాయుడు అరెస్ట్ అవ్వగానే ఫైల్స్ వస్తాయి..ఆపరేషన్ చేయించుకోవాలి. చంద్రబాబు ఆరోగ్యం నాశనమైందని కారణం చూపించి బెయిల్ పై బయటికొచ్చారు. జైలు నుంచి బయటికొచ్చాక ఒక్క రోజు కూడా ఆసుపత్రికి వెళ్లలేదుచంద్రబాబు బెయిల్ పైన బయటికి వచ్చిన దగ్గర్నుంచి రోజూ చేసింది కుట్రరాజకీయాలే. ఈ ప్రభుత్వం పై పోరాడేందుకు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు. ధైర్యంగా ఈ కూటమి మోసాలను అడ్డుకునేందుకు రెడీగా ఉన్నారు. చంద్రబాబు తప్పుడు హామీలతో గెలిచి ప్రజలను మోసం చేస్తున్నాడు.పిల్లల చదువుల పై కూడా రాజకీయాలు చేస్తున్నాడు. పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు తమ ఆస్తులను తాకట్టుపెట్టుకోవాల్సి వస్తోంది. జూన్ 4వ తేదీన గన్నవరంలో వెన్నుపోటు దినం నిరసన తెలియజేస్తాం. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కంటే మిన్నగా గన్నవరంలో నిరసన చేపడతాం. వంశీ లేకపోయినా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిరసనలో విజయవంతం చేస్తాం. దేవాలయాల ఆస్తులన్నీ టిడిపి నేతల చేతుల్లోకి పోతున్నాయ్. విద్యాశాఖ మంత్రికి మాటలెక్కువ చేతలు తక్కువ. పదవ తరగతి మూల్యాంకనమే ఆ శాఖామంత్రి పని తీరుకు నిదర్శనం' అని పేర్ని నాని ధ్వజమెత్తారు.

## మిస్ వరల్డ్ పోటీలను గ్రాండ్ సక్సెస్ చేశాం

మిస్ వరల్డ్-2025 పోటీలు విజయవంతం కావడంపై పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి చొరవ, దిశానిర్దేశంతో అత్యంత ప్రతిష్టాత్మకమైన మిస్ వరల్డ్ వేడుకలను తెలంగాణలో ఘనంగా నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్‌ను అపూర్వ విజయంగా నిలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.మిస్ వరల్డ్ సంస్థ, ప్రపంచ వ్యాప్తంగా పాల్గొన్న పోటీదారులు, అధికారులు, అవిశ్రాంతంగా శ్రమించిన బృందాలు, విభాగాలు సహాయకుల అసమానమైన అంకితభావం, సమన్వయంతో కృషి చేసిన వారికి పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అన్ని ప్రభుత్వ విభాగాలు సమగ్ర కార్యాచరణ, సమన్వయంతో నిర్విరామంగా కృషి చేయడం వల్ల ఈ ఈవెంట్ ఇంత గ్రాండ్ సక్సెస్ అయిందని అన్నారు. అందరి సహకారంతో తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చెప్పగలిగామని పేర్కొన్నారు. సాంస్కృతిక వినిమయాన్ని ప్రోత్సహిస్తూ.. తెలంగాణను ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా నిలిపే అంతర్జాతీయ కార్యక్రమాలను నిర్వహించేందుకు ఎల్లప్పుడూ సమాయత్తంగా ఉంటుందని మంత్రి పునరుద్ఘాటించారు. ఇదే అంకిత భావంతో తెలంగాణ పర్యాటకాన్ని మరింత ప్రమోట్ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మిస్ వరల్డ్-2025 విజేతకు మంత్రి జూపల్లి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజల వద్దకు వెళ్లాలి.. మోదీ పాలనను వివరించాలి'

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. 11 ఏళ్లుగా మోదీ పాలన అనేది ఎంతో పారదర్శకతతో సాగుతుందన్నారు.

# సనాతన ధర్మాన్ని కించపరిస్తే చూస్తూ ఊరుకుంటారా?

తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్ట్ చేశారన్న ఆరోపణలపై న్యాయశాస్త్ర విద్యార్థిని షర్మిష్ఠ పనోలిని పశ్చిమ బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేసిన ఘటన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో పశ్చిమ బెంగాల్ పోలీసులు న్యాయంగా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ మేరకు పవన్ కల్యాణ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో న్యాయ విద్యార్థిని షర్మిష్ఠ చేసిన వ్యాఖ్యలు కొందరికి బాధ కలిగించాయి. ఆమె తన తప్పును ఒప్పుకుని, వీడియోను తొలగించి క్షమాపణలు చెప్పారు. బెంగాల్ పోలీసులు వెంటనే స్పందించి ఆమెపై చర్యలు తీసుకున్నారు. కానీ, టీఎంసీకి చెందిన ఎన్నికైన నాయకులు, ఎంపీలు సనాతన ధర్మాన్ని అపహాస్యం చేసినప్పుడు లక్షలాది మందికి కలిగిన తీవ్ర మనోవేదన సంగతేంటి? మా విశ్వాసాన్ని 'చెత్త ధర్మం' (గందా ధర్మ్) అన్నప్పుడు ఆగ్రహం ఎక్కడ? వారి క్షమాపణ ఎక్కడ? వారిని ఎందుకు వెంటనే అరెస్ట్ చేయలేదు? దైవదూషణను ఎప్పుడూ ఖండించాల్సిందే" అని పవన్ కల్యాణ్ తన పోస్టులో ఘాటుగా పేర్కొన్నారు.లౌకికవాదం అనేది కొందరికి రక్షణ కవచంగా, మరికొందరికి కత్తిలా ఉండకూడదని, అది రెండు వైపులా సమానంగా ఉండాలని పవన్ కల్యాణ్ హితవు పలికారు. "పశ్చిమ బెంగాల్ పోలీసులారా, దేశం మొత్తం మిమ్మల్ని గమనిస్తోంది. అందరికీ న్యాయం చేయండి" అని ఆయన కోరారు. ఈ ఏడాది మార్చిలో కోల్‌కతాలో జరిగిన ఈద్ సభలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన ప్రసంగానికి సంబంధించిన చిన్న వీడియో క్లిప్‌ను కూడా పవన్ కల్యాణ్ తన పోస్టుకు జత చేశారు. ఆ ప్రసంగంలో, బీజేపీ ఒక 'చెత్త ధర్మాన్ని' సృష్టించిందని, ఆ 'జూమ్లా' పార్టీ సృష్టించిన 'చెత్త ధర్మాన్ని' తాను విశ్వసించనని, ఈ 'చెత్త ధర్మం' హిందూ ధర్మానికి వ్యతిరేకమని మమతా బెనర్జీ వ్యాఖ్యానించినట్లు పవన్ కల్యాణ్ గుర్తుచేశారు.కాగా, 22 ఏళ్ల న్యాయ విద్యార్థిని షర్మిష్ఠను అభ్యంతరకరమైన సోషల్ మీడియా పోస్ట్ చేశారన్న ఆరోపణలపై కోల్‌కతా పోలీసులు శుక్రవారం మధ్యాహ్నం గురుగ్రామ్‌లోని ఆమె నివాసం వద్ద అరెస్ట్ చేశారు. శనివారం ఆమెను అలీపూర్ కోర్టులో హాజరుపరచగా, జూన్ 13 వరకు జ్యుడీషియల్ కస్టడీకి పంపించారు. మే 14న వజాహత్ ఖాన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోల్‌కతా పోలీసులు కేసు నమోదు చేశారు. షర్మిష్ఠ ఇస్లాంను అవమానించిందని, మత సామరస్యాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నించిందని ఏఐఎంఐఎం జాతీయ అధికార ప్రతినిధి వారిస్ పఠాన్ ఆరోపించారు. అయితే, తాను ఉద్దేశపూర్వకంగా ఎవరినీ నొప్పించాలనుకోలేదని, మే 16న షర్మిష్ఠ 'ఎక్స్' ద్వారా క్షమాపణలు తెలియజేశారు.144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను ఇప్పటివరకు ప్రయోగాత్మకంగా రెండు విడతల్లో 47 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలుచేయగా తాజాగా జూన్ 2వ తేదీ నుంచి మిగిలిన 97 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్టాంప్స్ %ద% రిజిస్ట్రేషన్ అధికారులతో మంత్రిగారు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ.. ఆస్తుల క్రయ విక్రయదారులకు సమయం ఆదా అయ్యేలా పారదర్శకంగా అవినీతి రహితంగా మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానం వల్ల తాము అనుకున్న విధంగానే సత్ఫలితాలు వచ్చాయని, 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. మొదటి దశలో 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఏప్రిల్ 10 నుంచి ఇప్పటివరకు 30,592 డాక్యుమెంట్లు , రెండో దశలో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మే 12 నుంచి ఇప్పటివరకు 14,099 డాక్యుమెంట్లు మొత్తం 45,191 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయని, స్లాట్ బుకింగ్ వల్ల మూడు వేల డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయని తెలిపారు.ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలు, మనోభీష్టం మేరకే ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొని అమలుచేస్తుందన్నారు.

# కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేసేవాళ్లు ఏం తింటున్నరో?

ఫైర్ అయ్యారు. ఆయన బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ.. ఉద్యమంలో స్ఫూర్తినిచ్చిన తల్లిని మార్చేశారని, ఉద్యమంలో ఒక తల్లి.. అధికారంలోకి వచ్చాక మరో తల్లి ఉంటుందా అని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికార చిహ్నంలో ఇదే రేవంత్ రెడ్డి ఓసారి కాకతీయ తోరణాన్ని తీస్తానంటాడని.. మరోసారి చార్మినార్ బొమ్మను లేపేస్తా అంటాడని ఆయన సెటైర్లు వేశారు.అందాల పోటీలకు సీఎం రేవంత్ రెడ్డి ఐదు సార్లు అటెండ్ అయ్యాడని, అందాల భామలను చూసేందుకు టైమ్ ఉంది కానీ.. ఒక్కసారైనా జిల్లాల్లో మార్కెట్ యార్డులకు వెళ్లి వడ్లు ఎందుకు కొనట్లేదని ప్రశ్నించేందుకు టైమ్ దొరకట్లేదా అని ధ్వజమెత్తారు. జనుము, జీలుగు విత్తనాలు ఎందుకు దొరకడం లేదంటూ అన్నదాతల కష్టాలను అడిగి తెలుసుకునేందుకు సమయం లేదా అని అన్నారు. ముఖ్యమంత్రికి వేరే పని ఏమి లేదంటూ ఎద్దేవా చేశారు. అందాల పోటీల్లో పాల్గొనేందుకు విదేశాల నుంచి వచ్చిన మహిళల పట్ల కాంగ్రెస్ నాయకులు అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించారు. దీంతో దేశ ప్రతిష్టతో పాటు రాష్ట్ర పరువును ప్రభుత్వం గంగలో కలిపేసిందని ఆక్షేపించారు. వేధింపులకు గురైన మహిళ ఎంతలా బాధిపెడితే.. అలా పోటీలోంచి వైదొలిగిపోయి ఉంటుందని హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులు రెండు పంటలు పండించుకుంటుంటే, కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేసేవాళ్లు కొందరు ఏం తింటున్నారో అర్థం కావడం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సిద్దిపేట రూరల్ మం డలం రాఘవాపూర్‌లో, నారాయణరావుపేట మండలం గుర్రాలగొందిలో బోనాల ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాళేశ్వరంతో ఎలాంటి ఉపయోగం జరగలేదని ఉత్తి మాటలు చెబుతున్న ఉత్తమ్ కుమార్‌రెడ్డికి మండుటెండల్లో మత్తళ్లు దుంకుతున్నా, చెరువుల్లో నీళ్లు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ఏ ఒక్క గ్రామంలోనూ వంద శాతం రుణమాఫీ చేయలేదన్నారు.రుణమాఫీ విషయంలో ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరిన సీఎం పత్తాలేదని విమర్శించారు. కాగా, పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉండి మహేశ్ కుమార్ గౌడ్ చేస్తున్న చిల్లర వ్యాఖ్యలను తీవ్రం గా ఖండిస్తున్నట్లు హరీశ్ రావు ఎక్స్‌లో పేర్కొన్నారు. 'బట్ట కాల్చి మీద వేసినంత మాత్రాన అబద్ధాలు, నిజంఅయిపోవు. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాను తప్ప, మీలాగా చిల్లర రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూడను' అని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు. కాగా, కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్, బీజేపీ నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, వాస్తవాలను ప్రజల ముందుంచడానికి జూన్ 2న తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. మిగులు విద్యుత్‌ను బహిరంగ మార్కెట్లో అమ్ముకునేందుకు సింగరేణి సంస్థకు ప్రభుత్వం అనుమతిచ్చింది. సింగరేణికి మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రంతో పాటు పలు చోట్ల 300 మెగావాట్లకు పైగా సోలార్ ప్లాంట్లు ఉన్నాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు సరఫరా చేయగా మిగిలే విద్యుత్‌ను ఓపెన్ యాక్సెస్‌లో విక్రయించడానికి సింగరేణి సంస్థకు అనుమతిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో విద్యుత్ విక్రయ ప్రక్రియను శనివారం రాత్రి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ప్రారంభించారు. సింగరేణి ఏటా 1,200 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తుండగా ఇందులో అధిక భాగం రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోంది. మిగిలే విద్యుత్తును దేశంలోని రాష్ట్రాలు, సంస్థలకు బహిరంగ విపణిలో విక్రయించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అనుమతిచ్చారని బలరామ్ తెలిపారు.పూటకో మాట... పూటకో వేషం.. దేవుళ్లపై ఒట్టు వేసి రైతు రుణమాఫీ చేస్తానని రైతులను మోసగించిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.ఆదివారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని తిగుల్ లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్ డి సి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తో కలిసి మాజీ మంత్రి హరీష్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు హాజరై మాట్లాడుతూ రైతులకు జనుము,జీలుగు, ఎరువులు, పత్తి విత్తనాలు పంపిణీ చెయ్యలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేసే పరిస్థితి వచ్చిందని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డికి అందాల పోటీల పై ఉన్న శ్రద్ధ వ్యవసాయ మార్కెట్ యార్డులను సందర్శించి రైతుల నుంచి ధాన్యం సేకరిస్తున్నరో లేదా అని అధికారులతో రివ్యూ లు చేసే తీరిక లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అందాల భామల పోటీలు నిర్వహిస్తే ప్రజలకు చేసింది ఏమీ లేదని, ఈ పోటీలతో రాష్ట్రానికి చెడ్డ పేరు వచ్చిందని విమర్శించారు. రైతులకు రైతు బంధు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, ఇచ్చిన రైతులకు అసలు ఎగ్గొట్టి కొసరు ఇచ్చారని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు పేరుతో రైతుల వద్ద నుంచి క్వింటాళ్ల కు ఐదు కిలోల తరుగు తిస్తున్నారని ధ్వజమెత్తారు.సన్న వడ్లకు బోనస్ అని బోగస్ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదని విమర్శించారు.

# మళ్లీ ప్రజలకు రేషన్ కష్టాలు ఎందుకు..?

ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ సేవల డోర్‌డెలివరీ విధానాన్ని సమాధి చేయడం విజన్ అవుతుందా? అన్నారు. 9,260 రేషన్ వాహనాలపై ఆధారపడ్డ దాదాపు 20వేలమంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పొట్టకొట్టడం, వారి కుటుంబాలను రోడ్డున పడేయడం ఎంతవరకు సమంజసం? ఈ ప్రభుత్వానికి మానవత్వం ఉందా? పారదర్శకంగా ఇంటివద్దకే వచ్చి సేవలు అందిస్తూ, వరదలు, విపత్తు సమయాల్లో బాధితులకు మరింతగా సేవలందించిన ఈ వాహనాలను తొలగించడం సరైనదేనా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. మరోవైపు హేతుబద్ధీకరణ పేరుతో గ్రామవార్డు సచివాలయాలపై కక్ష కట్టి అందులో ఉన్న 33వేల శాశ్వత ఉద్యోగాలకు శాశ్వతంగా సమాధికట్టారు. గ్రామాల్లో అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్న విలేజ్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్ సేవలు, ఆర్బీకేలు, సచివాలయాలు ఇలా అన్నింటినీ నిర్వీర్యం చేశారు. అని ఆరోపించారు. తాజాగా ఈ చర్య కారణంగా, రేషన్ వాహనాల తొలగింపుతో వారి కష్టాలు మరింత పెరిగాయి. అంతేకాదు ఈ వాహనాలపై ఆధారపడ్డ 20వేల మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారు. కనీసం వారికి ప్రత్యామ్నాం కూడా చూడలేదు. మొత్తంగా మీరు అధికారంలోకి వచ్చాక వాలంటీర్లుగా పనిచేస్తున్న 2.6లక్షల మంది, ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్, ఏపీ ఫైబర్ నెట్‌ల్లో తొలగించిన వాటితో కలిపితే మొత్తంగా 3 లక్షలమంది ఉద్యోగాలు కోల్పోయారు. ఏడాది పాలనలో ఇన్ని లక్షల కుటుంబాల పొట్టకొట్టడం మీకు మాత్రమే సాధ్యం చంద్రబాబు అంటూ ఆయన ప్రశ్నించారు.పదో తరగతి పరీక్ష పేపర్ల మూల్యాంకనంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, విద్యావ్యవస్థ ఇలా ఉంటే మిగిలిన రంగాలను ఎంత ఘోరంగా నడుపుతున్నారోనని మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చురకలంటించారు. టెన్త్ పరీక్షల నిర్వహణలో చంద్రబాబు, లోకేశ్ పూర్తిగా ఫెయిలయ్యారని వైఎస్ జగన్ మండిపడ్డారు. పదో తరగతి మూల్యాంకనంలో జరిగిన తప్పులను వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా తూర్పారబట్టారు. ఈ మేరకు నాలుగు పాయింట్లతో కూడిన సందేశాన్ని ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఏమని నిలదీశారంటే.. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకూ కష్టాలేచంద్రబాబు గారూ.. మీరు, మీ కొడుకు విద్యాశాఖ మంత్రి లోకేశ్ టెన్త్ పరీక్షల నిర్వహణలో పూర్తిగా ఫెయిలయ్యారు. మీ పాలనలో విద్యారంగం భ్రష్టుపట్టిపోయింది. మీ అవివేక, అనాలోచిత, పరిణతిలేని నిర్ణయాలతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కష్టాలే ఎదురవుతున్నాయి. 10వ తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనాన్ని కూడా సరిగ్గా నిర్వహించలేని దుస్థితిలో ఉన్న మీరు, మిగతా వ్యవస్థలను ఇంకా ఎంత ఘోరంగా నడుపుతున్నారో అర్థం అవుతోంది.6.14 లక్షల మంది విద్యార్థులు రాత్రీపగలూ కష్టపడి చదివి పరీక్షలు రాస్తే, జవాబు పత్రాలను సరిగ్గా దిద్ది, పారదర్శకంగా ఫలితాలు వెల్లడించాల్సిన మీరు.. ఘోరంగా విఫలమై విద్యార్థులను, వారి తల్లిదండ్రులను క్షోభకు గురిచేశారు. ఇప్పుడు ప్రతి స్టూడెంట్ కూడా తన మార్కుల జాబితాపై అనుమానాలు వ్యక్తం చేసే పరిస్థితిని తీసుకు వచ్చారు. మీరు చేసిన తప్పుల కారణంగా ట్రిపుల్ ఐటీ, గురుకుల జూనియర్ కాలేజీలు సహా ఇతరత్రా అడ్మిషన్లలో విద్యార్థులు అన్యాయమైపోయిన ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి.మన రాష్ట్రంలో చదివే ప్రతి విద్యార్థి ప్రపంచ స్థాయిలో పోటీని ఎదుర్కొనేలా తీసుకొచ్చిన అనేక సంస్కరణలను అధికారంలోకి వచ్చీరాగానే దెబ్బతీశారు. స్కూళ్లలో నాడుఐబీ వరకూ ప్రయాణం, 3వ తరగతి నుంచే టోఫెల్ క్లాసులు, 8వ తరగతి ప్రతి మంచి కార్యక్రమాన్ని కక్షగట్టి నీరుగార్చారు. తల్లులను ప్రోత్సహిస్తూ ఇచ్చే అమ్మ ఒడిని రద్దుచేశారు.

# ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం ఇది

పనిచేస్తూనే ఉంటారని అన్నారు. అందుకే నేటికీ ఎప్పటికీ అదొక సైకో పార్టీ అని మండిపడ్డారు. వాళ్లకు సైకో నాయకుడు ఉన్నాడని పేర్కొన్నారు. ప్రజలు బుద్ధి చెప్పినా మారని వాళ్ల ఆలోచనలను, చిన్న పిల్లవాడి చేతిలో నుండి సైకిల్ లాక్కుని దానిని తొక్కుతూ విరగ్గొడుతూ వాళ్లు చేస్తున్న వికృత చేష్టలను సమాజం మరింతగా అర్థం చేసుకోవాలని వీడియో షేర్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ వీడియో మైలవరంలో ఓ మాజీ మంత్రి ఇంట్లో శుభకార్యానికి వచ్చిన వాళ్లు చేసిన పిచ్చి చేష్టలు అని, తీవ్రంగా ఖండిస్తున్నట్టు లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కలియుగ దైవం వెంకటేశ్వరుడి సన్నిధిలో మళ్లీ వైసీపీ కుట్రలు మొదలయ్యాయని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల దర్శన కంపార్ట్‌మెంట్‌లో నిరసన వ్యక్తం చేసిన వ్యక్తి కాకినాడ రూరల్ తిమ్మాపురానికి చెందిన వైసీపీ నాయకుడు బద్దిలి అచ్చారావు అని లోకేశ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఒక పథకం ప్రకారం అతడితో వైసీపీ పేటీఎం బ్యాచ్ డ్రామా ఆడించి, వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారని ఆయన పేర్కొన్నారు.టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు నేతృత్వంలోని పాలకమండలి తిరుమలలో భక్తుల సౌకర్యాలకు పెద్ద పీట వేస్తూ నిరంతరం సేవలు అందిస్తోందని కొనియాడారు. పవిత్ర తిరుమలపై తప్పుడు ప్రచారం చేసే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలకు వెనుకాడబోమని లోకేశ్ హెచ్చరించారు.కాగా, క్యూలైన్లలో నిరసన వ్యక్తం చేసిన సదరు అచ్చారావు శ్రీవారి దర్శనం అనంతరం టీటీడీకి క్షమాపణలు చెప్పిన విషయం తెలిసిందే. తన వైఖరి పట్ల విచారం వ్యక్తం చేసిన అచ్చారావు తనకు ఆరోగ్యం బాగాలేదని, నిరసన తెలిపితే త్వరగా దర్శనానికి అనుమతిస్తారనే ఉద్దేశంతో టీటీడీకి వ్యతిరేకంగా నినాదాలు చేసినట్లు చెప్పారు. ఇలా చేయడం తప్పేనని అంగీకరించారు.దర్శనానికి ఎంత సమయం పడుతుందో తెలియక ఉద్రేకంతో విచక్షణ కోల్పోయి టీటీడీ పెద్దలను తప్పుబడుతూ నినాదాలు చేశానని ఆయన పేర్కొన్నారు. టీటీడీ ఛైర్మన్, అధికారులకు క్షమాపణ చెబుతున్నానని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను లోకేశ్ ఎక్స్‌లో షేర్ చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల జాతర మొదలైందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.రాష్ట్రంలో కానిస్టేబుల్ నియామకాలకు సంబంధించి మెయిన్ పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. గత ప్రభుత్వం ఖాళీగా వదిలివేసిన 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి తొలి ఏడాదిలోనే తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.ఇది తమ చిత్తశుద్ధికి నిదర్శనమని లోకేశ్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కానిస్టేబుల్ అభ్యర్థులకు శారీరక పరీక్షలు పూర్తి చేయగా, ఆదివారం మెయిన్ పరీక్ష నిర్వహించబోతున్నామన్నారు. పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్ అంటూ లోకేశ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జగన్, లోకేశ్ మధ్య వాదనలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉంది

విద్యావ్యవస్థను గత, ప్రస్తుత ప్రభుత్వాలు భ్రష్టు పట్టించాయని ఆమె ఆరోపించారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు."వైసీపీ పాలనలో ప్రతి సంవత్సరం రీకౌంటింగ్‌లో ఫెయిల్ అయిన విద్యార్థుల్లో దాదాపు 20 శాతం మంది తిరిగి అధిక మార్కులతో పాస్ అయ్యేవారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కూడా అదే పరిస్థితి నెలకొంది. రీకౌంటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న 30 వేల మంది విద్యార్థుల్లో ఏకంగా 11 వేల మందికి ఫస్ట్ క్లాస్ మార్కులు రావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. దీన్నిబట్టి పేపర్ల మూల్యాంకనంలో ఎంత చిత్తశుద్ధి ఉందో, ఎంత క్రమశిక్షణతో పేపర్లు దిద్దారో అర్థం చేసుకోవచ్చు. ఫలితాల్లో పారదర్శకత కొరవడిందని స్పష్టమవుతోంది. విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేశారనడానికి ఇంతకంటే నిదర్శనం మరొకటి అవసరం లేదు" అని షర్మిల విమర్శించారు.గత పదేళ్లుగా రాష్ట్రంలో విద్యార్థులు కాదు, ప్రభుత్వాలే ఫెయిల్ అవుతున్నాయని షర్మిల దుయ్యబట్టారు. "వాస్తవానికి ఫెయిల్ అయ్యింది విద్యార్థులు కాదు. పేపర్లు సరిగ్గా దిద్దలేని వైసీపీ, కూటమి ప్రభుత్వాలే రాష్ట్రంలో గత 10 ఏళ్లుగా ఫెయిల్ అవుతున్నాయి. పిల్లల భవిష్యత్తును నిర్ణయించడంలో విఫలమైన వీళ్లు రాష్ట్రాన్ని ఏం ఉద్ధరిస్తారు? చదువులతో చెలగాటం ఆడుతున్నారు. విద్యార్థుల ప్రాణాలతో ఆటలాడుకుంటున్నారు. ధనదాహం మీద ఉన్న శ్రద్ధ విద్యావ్యవస్థను బాగుచేయడం మీద వీరికి లేదు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు."30 వేల మంది విద్యార్థులకు సంబంధించి 60 వేల పేపర్లకు రీకౌంటింగ్ దరఖాస్తులు వస్తే, అందులో 11 వేల మందికి అత్యున్నత మార్కులు రావడం పూర్తిగా మీ ప్రభుత్వ వైఫల్యమే. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ గారు విఫలమైనట్లే. దీనిపై తక్షణమే విచారణ జరిపించాలి. పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి పేపర్‌ను ఉచితంగా రీవెరిఫికేషన్ చేయాలి" అని షర్మిల డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునే హక్కు ఏ ప్రభుత్వానికీ లేదని ఆమె స్పష్టం చేశారు.'ఫెయిల్ అయ్యింది విద్యార్థులు కాదు. పేపర్లు సరిగ్గా దిద్దలేని వైసీపీ, కూటమి ప్రభుత్వాలే.. రాష్ట్రంలో గత 10 ఏళ్లుగా ఫెయిల్.పిల్లల భవిష్యత్ ను నిర్ణయించడంలో ఫెయిల్ అయిన వీళ్ళు రాష్ట్రాన్ని ఏం ఉద్ధరిస్తారు ?..' అని కాంగ్రెస్ వైసీపీ ఏపీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. లోకేశ్, జగన్ మధ్య వాదనలు దెయ్యాలు వేదాలు వర్ణించినట్లే ఉందంటూ ఎక్స్?లో ఓ పోస్టు చేశారు. వైసీపీ హయాంలో ఏటా రీ కౌంటింగ్ లో ఫెయిల్ అయిన విద్యార్థుల్లో 20 శాతం మంది తిరిగి అధిక మార్కులతో పాస్ అయితే, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న 30 వేల మందిలో 11 వేల మందికి తిరిగి ఫస్ట్ క్లాస్ మార్కులు వచ్చాయంటే, పేపర్ల మూల్యాంకనంపై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుంది.ఎంత క్రమశిక్షణతో పేపర్లు దిద్దారో తెలుస్తుంది. ఫలితాల్లో పారదర్శకత లేదని స్పష్టం అయ్యింది. విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించారు అనే దానికి ఇంతకంటే నిదర్శనం మరొకటి లేదు... అని పేర్కొన్నారు.ధనదాహం మీద ఉన్న శ్రద్ధ విద్యావ్యవస్థను ఉద్ధరించడం మీద లేదు.

అఖండ భూమి

మంగళవారం 03-06-2025

# సామాన్య రైతు కుటుంబానికి సరస్వతీ కటాక్షం



**ఆలమూరు, జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** సరస్వతీ కటాక్షం ఉంటే ఆ కుటుంబానికి అంతులేని ఆనందం.ఆ కటాక్షం కోసం ఎన్నో కుటుంబాలు ఆత్రుతగా ఎదురు చూస్తూ ఉంటారు. అలాగని ధనవంతులు, విద్యావంతులకే పరిమితం కాదు. అప్పుడప్పుడు ఈ సరస్వతీ కటాక్షం సామాన్యుల తలుపు కూడా తడుతుంది. అలాంటి కుటుంబం గురించి తెలుసుకుందాం. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన నాగిరెడ్డి శ్రీనివాసు, నాగ అరుణ దంపతులది సామాన్య రైతు కుటుంబం. అయితే హైస్కూలు చదువులకే పరిమితమైన ఆ దంపతులు తమ పిల్లలను ఉన్నత విద్యను అభ్యసించాలని తపన పడ్డారు. అనుకున్నట్లే వారి అబ్బాయి, అమ్మాయి సరస్వతి కటాక్షంతో మంచి ర్యాంకులు సాధించి ఉన్నత చదువులు చదవగలుగుతున్నారు. వీరి అమ్మాయి శ్రావణి జెఈఈ అడ్వాన్స్ ఫలితాలలో 1800 ర్యాంక్ సాధించి మద్రాస్ ఐఐటీలో తనకు ఇష్టమైన సివిల్ ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతుంది. అక్కకు పోటీగా తమ్ముడు తేజ చంద్రనారాయణ చదువుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం వెలువడిన దేశంలోనే ప్రతిష్టాత్మమైన జెఈఈ అడ్వాన్స్ పరీక్షా ఫలితాల్లో ఆల్ ఇండియా 172 వ ర్యాంకు సాధించాడు. ఓపెన్ కేటగిరీలో 1911 వ ర్యాంకు వచ్చింది.ప్రముఖ విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదవాలని లక్ష్యంగా తేజ చెబుతున్నాడు.ఈ అక్కా తమ్ముళ్ల స్కూల్ చదువు చెముడులంక షిర్డీ సాయి విద్యానికేతన్ లో జరిగింది.

**కాలేజీకి వెళ్లకుండా ఈ ర్యాంకు సాధించాడు.**

ఈ స్థాయిలో ర్యాంకు చాలామందికి వచ్చి ఉండొచ్చు. కాని తేజా విషయంలో ఆసక్తికరమైన విషయం అందర్నీ అబ్బురుపరుస్తుంది. సాధారణంగా ఇటువంటి ర్యాంకులు రావాలంటే ఇంటర్మీడియట్ లో చేరినప్పటి నుంచి పరీక్షలు రాసే వరకూ అధ్యాపకుల పరివేక్షణలో హాస్టల్లోనే ఉండి చదువుకోవాల్సి ఉంటుంది.అయితే ఈ విద్యార్థి తిరుమలలో ఇంటర్మీడియట్ చదివాడు. కాని హాస్టల్లో ఉండలేకపోయాడు. అలాగని చెముడులంక నుంచి తిరుమల కాలేజీకి రోజు బస్సులో వెళ్లి రావడానికి నాలుగు గంటలు సమయం వృధా అవ్వడం కూడా ససేమిరా ఇష్టపడలేదు. అందుకునే గత ఏడాది సెప్టెంబర్ నుంచి కాలేజీకి వెళ్లడం మానేశాడు. కేవలం పరీక్షలకే వెళుతూ మిగిలిన రోజుల్లో ఇంట్లోనే ఉండి చదివాడు.తేజా అక్క కూడా శ్రావణి కూడా చివరి రెండు నెలలు బస్సులో వెళ్లకుండా ఇంట్లో చదివే మెరుగైన ఫలితాలు సాధించింది.దీంతో తమ్ముడు సుమారు తొమ్మిది నెలలు ముందు నుంచే కాలేజీకి వెళ్లడం మానేశాడు. కాలేజీ యాజమాన్యం ఎంత వ్యతిరేకించిన తాను మాత్రం పట్టువదలని విక్రమార్కుడిలా ఇంట్లోనే ఉంటూ కాలేజీ యాజమాన్యం ఇచ్చిన నోట్స్ తో పాటు యూట్యూబ్లో వచ్చే ప్రముఖుల సూచన సలహాలు పాటిస్తూ తన లక్ష్యాన్ని నెరవేర్చుకోవడం విశేషంగా పేర్కొవచ్చు. జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో ఆల్ ఇండియా 246 ర్యాంకు సాధించినప్పటికీ కాలేజీ యాజమాన్యం ప్రముఖంగా ఇచ్చిన ప్రకటనలలో తేజ ఫోటో, పేరు ఎక్కడా లేదు. ఎందుకంటే కాలేజీ విధానాలకు వ్యతిరేకంగా ఇంట్లో కూర్చుని చదివాడనే ఉద్దేశంతో యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు అడ్వాన్స్ పరీక్షా ఫలితాల్లో మరింత మెరుగైన ర్యాంకు సాధించడంతో సోమవారం కాలేజీ యాజమాన్యం తేజకు,కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపింది. మారుమూల పల్లెటూరులో ఈ విద్యార్థి చేసిన సాహసం ఫలించడం ఎంతో ప్రశంసనీయం. బహుశా ఇలాంటి ప్రయత్నం అంతగా ఎవరు చేసి ఉండరు.ఒకవేళ చేసినా ఫలితాలు ఆశించిన రీతిలో వచ్చి ఉండకపోవచ్చు. ఏదేమైనా సరస్వతీ కటాక్షంతో ఈ అక్కా తమ్ముళ్లు అద్భుతమైన ఫలితాలు సాధించి ఉన్నత విద్యాభ్యాసానికి బాటలు వేసుకున్న తీరు నేటి తరం విద్యార్థిలోకానికి ఆదర్శంగానే పేర్కోవచ్చు.

# బిసి చైతన్య వేదిక రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గా రాయుడు లక్ష్మణరావు

**ఆలమూరు, జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** విజయవాడ, గాంధీనగర్ ప్రెస్ క్లబ్ వేదికగా జాతీయ బిసి చైతన్య వేదిక ఆధ్వర్యంలో, ఏపీ రాష్ట్ర స్థాయిలో బిసి చైతన్య వేదిక పై, బిసిలలో 139 కులసంఘ ప్రతినిధులతో కమిటీ భారీ మీటింగ్.బి.సి. చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నం వెంకటేశ్వరరావుని నియమించినట్లు బి.సి. చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ తెలిపారు.రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామానికి చెందిన రాయుడు లక్ష్మణరావు.ఈ సందర్భంగా బి.సి. చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బి.సీ. లను చైతన్య పరచి బలమైన బి.సి. ఉద్యమం నిర్మిస్తామని అన్నారు. మన ఉద్యమాల ద్వారనే హక్కులు, ఆత్మ గౌరవం, స్వయం పాలన సాధ్యమౌతుందని, బి.సీ.లు సామాజికంగా విద్య, ఆర్థిక, రాజకీయ రంగాలల్లో అభివృద్ధి చెందాలని, అందుకోసం ఐఖ్యత ఉద్యమాల ద్వారనే సాధ్యమని, ఆయన తెలిపారు. ఇటీవల ఏప్రియల్ 30వ తేదీన, కేంద్ర ప్రభుత్వం జనగణనలో బి.సి. కుల గణన చేస్తామని ప్రకటించడాన్ని, బి.సి. చైతన్య వేదిక స్వాగతిస్తుందని. అలాగే కులగణకు సంబంధించి స్పష్టమైన రూట్ మ్యాప్ విడుదల చేయాలని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాజ్యాంగ వ్యతిరేకమైన ఇ.డబ్ల్యు. ఎస్. రిజర్వేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2025లో దేశ, రాష్ట్ర జనగణనలో బి.సి/ఓ.బి.సిల కులాలు నమోదు చేసి, ఆ సంఖ్యను, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలనీ, మండల్ కమీషన్ సిఫారసులు, కేంద్ర స్థాయిలో పూర్తిగా అన్నీ అమలు దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో మురళీధర రావు కమీషన్ సిఫారసుల మేరకు విద్యా, ఉద్యోగ రంగాలలో 52% వాటా కోసం మనం కృషి చేయాలని,ఇందుకోసం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో 69% పైగా రిజర్వేషన్లు వున్నాయని గుర్తించి, ఆ తరహాలోనే మన రాష్ట్రంలో అమలు చేయాలని అన్నారు. బి.సి/ఓ.బి.సి లకు రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులు సృష్టిస్తున్న క్రీమీలేయర్ విధానాన్ని రూపుమాపేందుకు ప్రభుత్వం స్పష్టమైన తన విధానాన్ని ప్రకటించాలి. ఓపెన్ కేటగిరీలో ఎంపికైన బి.సి / ఓ.బి.సి విద్యార్థులు, ఉద్యోగులను బి.సి / ఓ.బి.సి రిజర్వేషన్ కేటగిరిలో లెక్కించకుండా, వారికి కేటాయించిన వాటా



శాతాన్ని పూర్తిగా భర్తీ చేయాలి. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల విభాగంలోని ఆర్టికల్ 16 ప్రకారం బి.సి/ఓ.బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలి. బి.సి/ఓ.బి.సి సామాజిక వర్గాలపై కుల వేధింపులు, దాడులు, అత్యాచారాలు ఆరికట్టేందుకు బి.సి (అత్యాచారాల నిరోధ) చట్టంను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపకల్పన చేసి పటిష్టంగా అమలు చేయాలి. జి.డి.పి,జి.యస్.డి.పి లకు 50% పైగా ఆదాయ నిధులను సమకూరుస్తున్న బి.సి/ ఓ.బి.సి వృత్తి కులాలు, శ్రామిక వర్గాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ వార్షిక బడ్జెట్లలో 50% నిధుల వాటా కేటాయించాలి. వృత్తి కులాలకు ప్రత్యేక ఆర్థిక కార్పోరేషన్లు ఏర్పాటు చేయాలి. బి.సి/ ఓ.బి.సి వృత్తి కులాలు, శ్రామిక వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత విద్య, వైద్యం, భీమా సౌకర్యాలు కల్పించి,సమస్త ఆర్థికవనరుల్లో 50% వాటా మరియు ప్రత్యేకించి వృత్తి ఆర్థిక రంగాలలో నూటికి 100% ప్రాతినిధ్య వాటా అమలు చేయాలని,బి.సి/ఓ.బి.సి సమాజ ప్రజలకు దక్కేల ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి అని కోరారు. బీ.సి. సబ్ ప్లాన్ అమలు పరచి (ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ మాదిరిగా), సబ్ ప్లాన్ చట్టబద్ధత కల్పించాలి. బి.సి. లకు కేంద్ర ప్రభుత్వం చట్ట సభలలో మహిళలకు 33% రిజర్వేషన్ చట్టం చేసింది. అందులో కూడా బి.సి. మహిళలకు సబ్ కోటాకావాలని కేంద్ర ప్రభుత్వనాకి డిమాండ్ చేశారు. ఇటీవల మహాత్మ జ్యోతిబా పూలే సినిమా వస్తే, సెన్సార్ పేరుతో అడ్డుకోవడం ఆక్షేపనీయం, బహుజనులందరు కుటుంబ సమేతంగా మహాత్మ పూలే సినిమాను వీక్షించాలని పిలుపునిచ్చారు. చరిత్రలో 1888 మే 11వ తేదిన 5 లక్షల మంది ప్రజలు కరతళధ్వనుల మధ్య, జ్యోతిబా పూలేకు "మహాత్మ" బిరుదు ఇచ్చారు, ఇప్పటికీ, ఎప్పటికీ జ్యోతిబా పూలే ఒక్కడే నిజమైన మహాత్ముడు. మహాత్మ జ్యోతిబా పూలే, మాతా



సావిత్రి బాయి పూలే దంపతులకు, కేంద్ర ప్రభుత్వం "భారత రత్న" బిరుదును ప్రధానం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా బి.సి. చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక అయిన అన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, నన్ను బీసీ చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షులు శ్రీ వీరవల్లి శ్రీనివాస్ కి మరియు రాష్ట్ర కార్యవర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా బి.సి. చైతన్య వేదిక తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ వంగ అరుణ్ కుమార్ గౌడ్ పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. బీసీ చైతన్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా పెండ్యాల నారాయణ, మదుగురి సూర్యనారాయణ, మట్టపర్తి సూర్యచంద్ర రావు, బొక్కా సత్యనారాయణ, రాష్ట్ర ప్రధనకార్యదర్శి గా లుక్కా వెంక్కటేశ్ , రాష్ట్ర కార్యదర్శిలుగా నందవరుపు శ్రీనివాసులు, పాల సత్యనారాయణ,పితాని శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిలుగా బండి ఆదికృష్ణ , రాయుడు లక్ష్మణరావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గా వడ్డి నాగమల్లేశ్వరి యాదవ్ , రాష్ట్ర మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలుగా దుర్గముపాటి పద్మజ , రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి గా మార్గని సుశీల ,రాష్ట్ర మహిళా కార్యదర్శిగా రాయుడు దుర్గ, రాష్ట్ర మహిళా కార్యనిర్వహక కార్యదర్శిగా డోలా రాజేశ్వరి దేవి,బీసీ చైత్య వేదిక రాష్ట్ర యూత్ అధ్యక్షులుగా మరిశెట్టి సూరిబాబు ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ చైతన్య వేదిక జాతీయ ఉపాధ్యక్షులు కాగిత సూర్యనారాయణ, జాతీయ కార్యదర్శిలు గుబ్బల సత్యనారాయణ,కుక్కల యుగంధర్,లక్ష్మి శైలజ కోశాధికారి గుత్తుల వాసు మరియు బి.సి. చైతన్య వేదిక ముఖ్య నాయకులు మరియు తదీతరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ఈ వారం అన్న క్యాంటీన్ దాత శిరసాని సింగర్ రావు నాగరత్నం దంపతుల పెళ్లిరోజు సందర్భంగా

**కాకినాడ జిల్లాజగ్గంపేట జూన్ 2:** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడున్నర సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట కు చెందిన టిడిపి నాయకులు శిరసాని సింగర రావు నాగరత్నం దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై



సింగరరావు దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసి అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత మూడున్నర సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మళ్లీ కూటమి ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని తొందర్లోనే ఏర్పాటు అవుతుందని అప్పటివరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, కుంచే రాజా, శిరసాని సందీప్, శిరసాని చందన శివ పూజ, పైడిపాల సూరిబాబు, రేఖ బుల్లి రాజు, బద్ది సురేష్, దేగల సత్యనారాయణ, దాపర్తి సీతారామయ్య, మారిశెట్టి గంగ,



ఎండి.కాజా, నాగిరెడ్డి అనిల్, సందక శంకర్, పుర్రె వీరబాబు, గారపాటి సత్తిబాబు, కొత్త రాంపండు, గొర్లె వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించండి




**ఆలమూరు, జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** పేదలకు ఇళ్ల స్థలాలు వెంటనే కేటాయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన ఆలమూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పేదలందరికీ గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు వంతున ఇళ్ల స్థలాలు ఇస్తామని,అదే విధంగా రూ.4 లక్షలతో ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం దాటినా ఇంతవరకు ఈ హామీ నెరవేర్చలేదన్నారు. మండలంలో సీపీఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు స్వీకరించగా వందలాది కుటుంబాలు ఇళ్ల స్థలాల కోసం వేచి చూస్తున్నట్లు తేలిందన్నారు. ఇళ్ల కోసం దరఖాస్తు ఇచ్చిన వారి జాబితా తాము అధికారులకు అందజేస్తామన్నారు. పేదలకు సొంత స్థలం, ఇల్లు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం అధికారుల చుట్టూ నిత్యం తిరుగుతున్నప్పటికీ వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.అందుకే సీపీఐ ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఎన్నికల హామీ నెరవేర్చాలన్నారు. అలాగే ఇంటి నిర్మాణంలో రూ.5 లక్షలతో పాటుగా ఉచిత ఇసుకను అందించాలన్నారు. లేదంటే సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. అనంతరం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ లో తహసీల్దార్ కేజే ప్రకాష్ బాబు, ఎంపీడీవో ఏ రాజుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో వి శ్యామ్,జి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన తోట వెంకటరాజు



**ఆలమూరు,జూన్ 2(అఖండ భూమి న్యూస్):** జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షా ఫలితాల్లో ఆలమూరు మండలంలోని సంధిపూడి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు తనయుడు వెంకటరాజు సోమవారం వెలువడిన ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచారు. ఆలిండియా స్థాయిలో ఓపెన్ క్యాటగిరి ద్వారా ఓవరాల్‌గా 1533వ ర్యాంకు, జిఈఎస్ - ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో 135వ ర్యాంకు సాధించారు. 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అత్యంత ప్రతిభ కనబరిచి ఇప్పుడు జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడుతూ ఐఐటీలో సీటు సాధించి ఇంజనీరింగ్ పూర్తి చేసి తల్లిదండ్రుల కలను నెరవేర్చడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ మేరకు మండలంలోని పలువురు రాజకీయ నాయకులు, మండల అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు వెంకటరాజును అభినందించారు.

## నాతవరంలో ప్రారంభమైన కోటమ్మ అమ్మవారి జాతర







**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** నాతవరం గ్రామం ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ కోటమ్మ అమ్మవారి జాతర సోమవారం ఘనంగా నిర్వహించే ముందుగా అమ్మవారి ఉయ్యాల రాట్లను భక్తులు పట్టుకొని గ్రామపరవీధుల్లో సంబరంతో మొదలై అంగరంగ వైభవంగా సాంస్కృతి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టి ఉయ్యాలరాట మొదటి రోజు పండగ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## టిడిపి నాయకులు నీతిమాలిన రాజకీయాలు!

వైసీపీ సర్పంచ్ కుటుంబ సభ్యులకు టీడీపీ పార్టీ సభుత్వం..

తమకు తెలియకుండా ఏలా సభ్యత్వం చేర్చుతారని సర్పంచ్ ఆగ్రహం.





**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** అరకు మాజీ ఎంపీ గోడ్డేటి మాధవి స్వగ్రామమైన శరభన్నపాలెం గ్రామ వైసిపి పార్టీ సర్పంచ్ కిముడు సత్యనారాయణ స్థానిక టీడీపీ నాయకుల తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి పార్టీ కి చెందిన శరభన్నపాలెం సర్పంచ్ అయినటు వంటి తన పేరు (కీముడు సత్యనారాయణ) ను తన కుమార్తె వేణు కస్తూరి,మరియు కుటుంబ సభ్యులైన తమ్ముడు శంకరరావు పేరును మరి కొంత మంది వైసిపి పార్టీకి చెందిన వ్యక్తుల పేర్లను తమకు తెలియకుండా తమ ఫోటోలతో నా పంచాయితీలో నే స్థానిక టీడీపీ నాయకులు కొత్తగా పార్టీలో చేరుతున్నట్టు పార్టీ సభ్యత్వం నమోదు చేశారని, అనుకోకుండా అవి తన కంటపడ్డాయని ఈ ప్రకటనలో పేర్కొన్నారు. వైసిపి కి చెందిన వ్యక్తుల పేర్లను తమకు తెలియకుండా ఏ ఒక్కరూ చెప్పకుండా మీరెలా సభ్యత్వం నమోదు చేస్తారని సర్పంచ్ సత్యనారాయణ ప్రశ్నించారు. తమ పేర్లతోనే దొంగచాటుగా టీడీపీ నాయకులు ఎలా చేస్తారని.. మమ్మల్లి ఏలా సంబోధించలో తెలియటంలేదని .. ఇలా చేయటానికి మీకు సిగ్గుగా లేదా అంటూ టీడీపీ నాయకుల తీరుపై సర్పంచ్ కిముడు సత్యనారాయణ ఈ ప్రకటనలో మండిపడ్డారు. మీకు ఇచ్చిన టార్గెట్ రిచ్ అవ్వాలని అనుకుంటే నిజంగా టీడీపీ పార్టీ అంటే ఇష్టం ఉన్నవారినే నమోదు చేసుకోవలేగాని.. ఇలా ఎవరికి చెప్పకుండా వైసిపి పార్టీకి చెందిన వ్యక్తుల తమపేర్లు టీడీపీ వారీగా సభుత్వ నమోదు చేయటం ఏంటని ఆయన నిలదీస్తున్నారు. టీడీపీ వాళ్లు ఎంతకైనా దిగజారుతారు అనడానికి, తెలిసి తెలియని మిడిమిడి జ్ఞానంతో చేసే నీతిమాలిన పనులెనైన చేస్తరణటానికి ఇలాంటి పనులే నిదర్శనమని సర్పంచ్ సత్యనారాయణ విమర్శ చేశారు. ఇలాంటి చౌకబారు పనులు ఇకనైనా మానుకుని బుద్ధిగా మెలగాలని టీడీపీ నాయకులకు శరభన్నపాలెం సర్పంచ్ కిముడు సత్యనారాయణ హితవు పలికారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

రామేశ్వరంపేట విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా గండేపల్లి జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం సూరంపాలెం శివారు రామేశ్వరంపేట సెంటర్ లో గండేపల్లి మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు కుంచే రాజా విగ్రహ దాత సుమారు నాలుగు లక్షల రూపాయల సొంత నిధులతో ఏర్పాటుచేసిన బాబూ జగ్జీవన్ రామ్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమం బాబూ జగ్జీవన్ రామ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరై బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలతో నివాళులర్పించారు. ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూబాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం ఆయన దేశానికి చేసిన సేవలను ఎమ్మెల్యే నెహ్రూ స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని నెహ్రూ పేర్కొన్నారు.దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే గొప్ప దార్శనికుడు బాబూజీ అని ఎమ్మెల్యే చెప్పారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారు. కార్మిక లోక పక్షపాతి బాబూ జగ్జీవన్ రామ్. బాబూజీ స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ కూడా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీకుంచె రాజా, ఎమ్మార్పీఎస్ నాయకులు సీనియర్ న్యాయవాది కొండేపూడి ఉదయ్ కుమార్, డాక్టర్ కొండేపూడి రాజాజీ, గండేపల్లి, జగ్గంపేట మండలాలటిడిపి అధ్యక్షుడు పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కుంచే రామకృష్ణ, కొండేపూడి రాహుల్, బొల్లంరెడ్డి రామకృష్ణ, అల్లం గోవిందు, మందపల్లి సత్యనారాయణ, గెడ్డం నూకరాజు, కతారి ఏసు రాజు, తాతపూడి వెంకటరమణ, పెదపూడి అప్పారావు, చెప్పల చిన్న రాంబాబు, జుత్తుక నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## యోగా సాధన ఒక అలవాటుగా మారాలి



**ఆలమూరు, జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని నిర్వహిస్తున్న యోగాంధ్ర ప్రసార కార్యక్రమంలో భాగంగా ఆలమూరు మండలం మడికి (నాగులపేట)లో గల అంగన్వాడి కేంద్రంలో ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి బోణం వెంకటరత్నం ఆధ్వర్యంలో అంగన్వాడీ, ఆరోగ్య కార్యకర్తలతో యోగాంధ్ర సాధన కార్యక్రమం యోగ అభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా యోగా సాధన కార్యక్రమం భాగస్వామ్యం కావాలని పిలుపు ఇచ్చారు. యోగా ఒక అలవాటుగా మారినప్పుడే మానసిక, శారీరక స్థితిగతులలో ఇబ్బందులు అధిగమించడానికి ఇది ఒక గొప్ప సాధనం అన్నారు. ప్రతీ నిత్యం యోగాను అలవాటుగా చేసుకోవాల్సి ఉంటుందని తెలియ చేశారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెర్సీ ఫ్లోరెన్స్, సిహెచ్ మంగతాయారు, పి సత్యవతి, సిహెచ్ భాను కుమారి, ఎం బేబీ శ్రీదేవి, ఏఎన్ఎం మహాలక్ష్మి, ఎల్ హెచ్ వి సుధారాణి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు













**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర 11వ అవతరణ దినోత్సవానికి విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు, ఇతర ప్రముఖులకు, జిల్లా అధికారులకు, అనధికారులకు, పత్రికా విలేఖరులకు మరియు ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి నా హృదయ పూర్వక నమస్కారాలు. రాష్ట్ర సాధన కోసం సాగిన మహోద్యమంలో పాలుపంచుకున్న వారందరికి శుభాభినందనలు. ఈ సందర్భంగా ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమర వీరులందరికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు ఈ రోజు మనం ఉత్సాహ పూరిత వాతావరణంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు. తెలంగాణ రైజింగ్-2047 కీలకాంశాలు:- తెలంగాణ రైజింగ్-2047 విజన్ లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయి. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టీస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుంది. ఆడబిడ్డలకు అండదండలు ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుంది. అందుకే, రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణం, 500 రూపాయలకే వంట గ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాలతో పాటు, సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ చేపట్టారు. శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్ళను ప్రభుత్వం ప్రారంభించింది. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించాం. ఇందులో 150 బస్సులు ఇప్పటికే అందజేయటం జరిగింది.

## రైతులకు రుణ విముక్తి

దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణవిముక్తులను చేయడం జరిగింది. 20,617 కోట్ల రూపాయల రుణ మాఫీ చేశాం. రైతుకు పెట్టుబడి సాయం పెంచి, రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నాం. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతోంది. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ధాన్యం పండించి తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇస్తున్నాం. సన్న ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నాం. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయటం జరుగుతోంది.

నిరుపేదలకు సన్నబియ్యం

పేదల ఆకలి తీర్చటంతో పాటు, వారు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ ఇళ్ళు, సన్నబియ్యం పథకాలను అమలుచేస్తున్నాం. ఎస్సీవర్గీకరణతో సామాజిక న్యాయం సంక్షేమంతోపాటు సామాజిక న్యాయంలో సయితం తెలంగాణ దేశానికి దిశానిర్దేశం చేస్తోంది. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ. పారదర్శకంగా కులగణన నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

యువతకు ఉపాధి, ఉద్యోగాలు

ఈ రాష్ట్ర యువతే ప్రజా ప్రభుత్వ నిజమైన నిర్మాతలు. వారి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ, యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోంది. మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. 3 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ప్రయివేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టిస్తున్నాం. రాజీవ్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ చదివే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నాం. తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీ స్టేట్ గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టాం 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. 58 పాఠశాలల నిర్మాణం చేపట్టాం. పాఠశాలల అభివృద్ధికి విద్యాకమీషన్ ఏర్పాటుచేశాం.

ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం

రాష్ట్రంలో నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇల్ల నిర్మాణం లక్ష్యం. రాష్ట్రంలో ఇప్పటికే గృహ నిర్మాణాల ప్రారంభం. నిర్మాణ దశలను బట్టి లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ.

చెంచులకు ఇందిరమ్మ ఇళ్ళు

గిరిజన ప్రాంతాలలోని చెంచులకు 10 వేల గృహాలు కేటాయింపు. గిరిజనుల భూములకు సాగునీరు, విద్యుత్ సదుపాయానికి "ఇందిర సౌర గిరి జల వికాసం" కార్యక్రమం ప్రారంభం

హైదరాబాద్ కు అంతర్జాతీయ హంగులు

హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. మెట్రో విస్తరణకు శ్రీకారం చుట్టాం. జీ.హెచ్.ఎం.సి లో కంటోన్మెంట్ విలీనం చేయాలన్న ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాం. ఫ్యూచర్ సిటీ పేరుతో 30 వేల ఎకరాలలో సరికొత్త నగర నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అభివృద్ధి ప్రణాళికలో రాష్ట్రాన్ని మూడు జోన్లుగా వర్గీకరించాం. అవుటర్ రింగ్ రోడ్డు లోపల నగరాన్ని కోర్ అర్బన్ తెలంగాణగా, ఔటర్ రింగ్ రోడ్డు- ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతాన్ని అర్బన్ తెలంగాణగా, రీజినల్ రింగ్ రోడ్డు అవల ప్రాంతాన్ని రూరల్ తెలంగాణగా నిర్ణయించాం. వరంగల్ విమానాశ్రయాన్ని సాధించాం.

## విశ్వ వేదికపై తెలంగాణ

తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో విజయం సాధించాం. అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్, దావోస్, జపాన్ దేశాలలో పర్యటించి భారీగా పెట్టుబడులు సాధించాం. హైదరాబాద్ వేదికగా పలు గ్లోబల్ ఈవెంట్లు నిర్వహించాం. %ూ×% గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా సదస్సు, ప్రపంచ సుందరి పోటీలను విజయవంతంగా నిర్వహించాం.

**కామారెడ్డి జిల్లాలో వివిధ రంగాలలో సాధించిన ప్రగతి: ఇందిరా మహిళా శక్తి:-** గ్రామీణ ప్రాంతాలలో 12 వేల 905 యూనిట్లను 169 కోట్ల 29 లక్షల రూపాయల పెట్టుబడితో మరియు పట్టణ ప్రాంతాలలో 149 యూనిట్లు 5 కోట్ల 76 లక్షల రూపాయల పెట్టుబడితో వివిధ రకములైనటువంటి వ్యాపార సంస్థలను ప్రారంభించడం జరిగింది.

**రైతులు:** ప్రస్తుత యాసంగిలో 3 లక్షల 72 వేల 965 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని 446 కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి కొనుగోలు చేసి 800 కోట్ల రూపాయలను 71 వేల 745 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో నేరుగా జమ చేయడం జరిగింది. జిల్లాలో మొత్తం 446 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండగా అందులో ఐకెపి క్రింద, గతంలో 27 కేంద్రాల ద్వారా వరి కొనుగోలు చేపట్టడం జరిగేది కానీ ప్రస్తుత యాసంగి సీజన్ నుండి అట్టి కేంద్రాలను 183 కు పెంచడం జరిగింది. అంటే ఐకెపి క్రింద వరి ధాన్యం సేకరణ కేంద్రాలు 6 శాతం నుండి 41 శాతముకు పెంచడం జరిగింది. దీని వలన మహిళా సంఘాలకు 3 కోట్ల 20 లక్షల రూపాయల లబ్ది చేకూరింది. జిల్లాలో 1 లక్ష 79 వేల 970 మెట్రిక్ టన్నుల సన్న రకం వడ్లను 27 వేల 795 మంది రైతుల నుండి కొనుగోలు చేయటమైనది. వీటికి సంబంధించి 83 కోట్ల రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుంది. రైతులకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించుటకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున 4 రైతు వేదికలలో దృశ్య శ్రవణ సౌఖర్యాన్ని కల్పించి 53 శిక్షణ కార్యక్రమములు నిర్వహించడం జరిగింది. జిల్లాలో 480 ఎకరాలలో పంటలు నష్ట పోగా, 493 మంది రైతులకు ఎకరాకు 10 వేల రూపాయల చొప్పున వారి ఖాతాలలో 48 లక్షల రూపాయలను జమ చేయడం జరిగింది.

రైతు ఋణ మాఫీ: కామారెడ్డి జిల్లాలో 1 లక్ష 1 వేయి 535 మంది




రైతులకు 733 కోట్ల 22 లక్షల రూపాయలను ఋణ మాఫీ చేయడం జరిగింది.

**రైతు బీమా:** జిల్లాలో 1 లక్ష 96 వేల 554 మంది రైతులు బీమాకు అర్హత కలిగి ఉన్నారు. ఈ సంవత్సరంలో మరణించిన 1 వేయి 72 మంది రైతులకు గాను 693 మంది రైతుల నామినీల ఖాతాలలో 34 కోట్ల 65 లక్షల రూపాయలు జమ చేయడం జరిగింది.

రైతు భరోసా: రైతు భరోసా సహాయాన్ని సంవత్సరానికి ఎకరాకు 12 వేల రూపాయలకు పెంచడం జరిగింది. ప్రస్తుత యాసంగిలో 2 లక్షల 70 వేల రైతుల ఖాతాలలో 216 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగింది.

**భూ భారతి:** 2020లో వచ్చిన ధరణి చట్టంలోని లోపాలను సవరిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఒక చారిత్రాత్మక సంస్కరణగా భూ భారతి %=ూ=% -2025 చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం నేటి నుండి అమలులోకి వచ్చింది. ఈ చట్టంలోని నిబంధనలు పారదర్శకంగా, సమగ్రంగా భూ వివాదాలకు తావులేకుండా, భూ యజమానుల హక్కులు పూర్తిగా పరిరక్షించడానికి రూపొందించబడ్డాయి. డిజిటల్ మ్యాపింగ్ వ్యవస్థ ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం ద్వారా, భూ భారతి లావాదేవీలను సులభతరం చేసి, సక్రమమైన భూ రికార్డు వ్యవస్థను ఏర్పరచడానికి దోహదం చేస్తుంది. జిల్లాలోని లింగంపేట మండలంను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి 23 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ఇట్టి రెవెన్యూ సదస్సులలో రైతుల నుండి భూ సంబంధమైన సమస్యల పరిష్కార నిమిత్తము 4 వేల 225 ధరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ ధరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారణ చేసి అన్ని ధరఖాస్తులను పరిష్కరించి, లింగంపేట మండలమును భూ వివాద రహిత మండలముగా చేయటం జరిగింది.

**ఇందిరమ్మ ఇండ్లు:** జిల్లాలో 11 వేల 153 ఇండ్లు మంజూరు కాగా, 2 వేల 894 ఇండ్ల నిర్మాణం ప్రారంభించడం జరిగింది. అందులో 144 ఇండ్లు బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తి చేయడం జరుగగా, ఇట్టి లబ్దిదారులకు ఇప్పటి వరకు 1 కోటి 9 లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది.

**అమృత్ 2.0:** జిల్లాలోని 3 పురపాలక సంఘములలో అమృత్ 2.0 పథకము క్రింద 180 కోట్ల రూపాయలతో చేపట్టబడిన నీటి సరఫరా పనులు పురోగతిలో కలవు

**పౌర సరఫరా:** జిల్లాలో ప్రస్తుతం ఉన్న 2 లక్షల 56 వేల 732 రేషన్ కార్డుదారులకు ఏప్రిల్ మాసంలో 5 వేల 571 మెట్రిక్ టన్నులు మరియు మే మాసంలో 5 వేల 787 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయటం జరిగింది. జూన్, జూలై మరియు ఆగష్టు మాసాలకు గాను 17 వేల 711 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయటం ప్రస్తుతం జరుగుచున్నది. 500/-రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా పథకం కింద కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 50 వేల 131 మంది వినియోగదారులకు 5 లక్షల 58 వేల 981 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం 16 కోట్ల 5 లక్షల రూపాయల సబ్సిడీ అందించింది. తెలంగాణ అవతరించిన నాటి నుండి ఎంతో మంది పేదలు నూతన రేషన్ కార్డుల కొరకు ఎదురు చూసినారు. అర్హులైన వారందరికి నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని మరియు అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. జిల్లాలో 3 వేల 889 కొత్త కార్డులను మంజూరు చేయడం జరిగింది. దీని వలన 12 వేల 194 మంది లబ్ది పొందగలరు. అదేవిధంగా 45 వేల 344 మంది కుటుంబ సభ్యులను వారికి సంబంధించిన రేషన్ కార్డులలో జత చేయడం జరిగింది. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ. యాసంగిలో పండిన జొన్నల కోసం 24 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, 30 వేల 202 మెట్రిక్ టన్నుల జొన్నలను రైతుల నుండి కొనుగోలు చేసి, 102 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగింది. అదే విధంగా 653 మెట్రిక్ టన్నుల పొద్దు తిరుగుడును కొనుగోలు చేసి 5 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించడం జరిగింది. జిల్లాలో గత ఖరీఫ్ సీజన్ లో ఒక లక్ష క్వింటల్లా ప్రత్తిని 5 వేల 67 మంది రైతుల నుండి కొనుగోలు చేసి 74 కోట్ల 72 లక్షల రూపాయలను రైతులకు చెల్లించడం జరిగింది.

**చేయూత పథకము:** మన కామారెడ్డి జిల్లాలో అన్ని రకాల పింఛనులు కలిపి 1 లక్ష 62 వేల మంది పింఛను లబ్ధిదారులకు ప్రతి నెల 36 కోట్ల 22 లక్షల రూపాయలు పంపిణీ చేయడము జరుగుచున్నది.

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం:-** కామారెడ్డి జిల్లాలో ఇప్పటి వరకు 4 కోట్ల 21 లక్షల 96 వేల "0"టికెట్ల ద్వారా మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా జిల్లాలోని మహిళలకు 137 కోట్ల రూపాయల లబ్ధిచేకూరింది.

**గృహ జ్యోతి:** ఈ పథకం క్రింద కామారెడ్డి జిల్లాలోని 1 లక్ష 57 వేల 656 మంది వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ని అందించడం జరుగుతుంది. ఇందు కోసం ప్రభుత్వం 5 కోట్ల 68 లక్షల రూపాయలను ప్రతి నెల చెల్లించడం జరుగుచున్నది.

**ఆరోగ్యం మరియురాజీవ్ ఆరోగ్య శ్రీ:** జిల్లాలో గత ఏడాది కాలంలో 17 వేల 611 మంది నిరుపేదలకు శస్త్ర చికిత్సలు మరియు చికిత్స గురించి 42 కోట్ల రూపాయలు ఖర్చు చేయటం జరిగినది.

విద్య: జిల్లాలో జుక్కల్ మరియు ఎల్లారెడ్డి నియోజకవర్గంలలో 200 కోట్ల రూపాయల చొప్పున "యంగ్ ఇండియా ఇంటెగ్రటెడ్ రెసిడెన్షియల్ స్కూలు" నిర్మాణం కొరకు పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగింది. 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5 లక్షల 30 వేల ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ మరియు ఏకరూప దుస్తులను 82 వేల 295 మంది విద్యార్థులకు అందించడం జరుగుతుంది. డైట్ మరియు కాస్మోటిక్ చార్జిల పెంపు:- ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు సహాయం చేయడానికి డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మటిక్ చార్జీలను 200 శాతం పెంచుతూ, మెనూ చార్జీలను ఘననీయంగా పెంచి విద్యార్థులకు పౌష్టిక ఆహారము అందించడం జరుగుచున్నది. ఈ చార్జీల పెంపు వలన జిల్లాలోని వివిధ సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు, కళాశాలలలోని 7 వేల 63 మంది విద్యార్థులకు లబ్ది కలుగుతుంది. వీటి నిర్వహణ గురించి 59 కోట్ల 99 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.

**పోలీసు శాఖ:** మన జిల్లాను నేర రహిత సమాజముగ మార్చడానికి పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలతో పాటు మనందరి సహాయ సహకారాలు కూడా తోడు కావాలని ఈ సందర్భముగా కోరుకుంటున్నాను. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, పత్రికా విలేకరులకు మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారికి నా హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి పటేల్ రమేష్ రెడ్డి, గౌరవ చైర్మన్ తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్, జిల్లా కలెక్టర్ ఆశిష్ , అదనపు కలెక్టర్ విక్టర్, అడిషనల్ లోకల్ బాడీ కలెక్టర్ చందర్ నాయక్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అటవీ శాఖ అధికారి నిఖిత, ఆర్డిఓ వీణ, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమర్నాథ్ యాత్ర భద్రతకు 42 వేల మంది సాయుధ బలగాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** ప్రతిష్ఠాత్మకమైన అమర్ నాథ్ యాత్ర భద్రత కోసం 581 కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలను మోహరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో సి ఆర్ పి ఎఫ్, సి ఐ ఎస్ ఎఫ్, బి ఎస్ ఎఫ్, ఐ టి బి పి, ఎస్ఎస్ఓలకు చెందిన 42,000 మంది జవాన్లు యాత్రా మార్గంలో భద్రతను పర్యవేక్షిస్తారు. అమర్నాథ్ యాత్ర జులై 3న మొదలై ఆగస్టు 9న ముగుస్తుంది. మొత్తం 38 రోజుల పాటు యాత్ర కొనసాగనుంది.



## త్రివర్ణ పథకం ను ఎగురవేసిన కామారెడ్డి ఎమ్మెల్యే

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా సోమవారం త్రివర్ణ పథకంను ఎగురవేశారు. కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి వందనాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తాటిపల్లి వెంకట రమణారెడ్డి తో పాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, బిజెపి జిల్లా పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






**బెల్లంపల్లి జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చౌరస్తాలో మాదిగ హక్కుల దండోరా పట్టణ అధ్యక్షుడు ఎనగందుల శివాజీ అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...తెలంగాణ స్వరాష్ట్రం కోసం నీళ్ల నిధులు నియామకాలుఆత్మ గౌరవం కోసం తెలంగాణ సబ్బండ వర్ణాల కవులు తమ కాలాలలో కళాకారులు ఆట పాటలతో తెలంగాణ పోరాటా%శీ% ఉవ్వెత్తున ఎగసి పడింది.యావత్ ప్రజానీకం పోరాటం చేశారు.ఎందరో తెలంగాణ విద్యార్థుల బలిదానాలతో తెలంగాణ ఉద్యమం సాగింది చివరగా తెలంగాణ అమరవీరుల త్యాగాలతో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ%శీ%లో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారా చిన్న రాష్ట్రాల ఏర్పాటు, ఆవశ్యకతను వివరించారు,ఆ ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ స్వరాష్ట్రం సాకారం అయ్యిందని అన్నారు.భవిష్యత్ లో మా ఆత్మ గౌరవం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం రాజ్యాంగ బద్ధంగా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పోరాటాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో

**గంగారపు రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు**

కుషణపల్లి నారాయణ రాష్ట్ర సీనియర్ నాయకులు,ఆకునూరి రాజ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఇడిగిరాల ప్రసాద్ జిల్లా కార్యదర్శ,కల్లెపల్లి నవీన్ నియోజక వర్గ అధ్యక్షుడు,గొగర్ల శేఖర్ నియోజక వర్గ చెరికల ఇంచార్జి,ఎనగందుల శివాజీ పట్టణ అధ్యక్షుడు,కలువల అనిల్ కుమార్ ఎంఎస్ఫ్యు జిల్లా అధ్యక్షుడు, బోగే రాజయ్య ఉపాధ్యక్షుడు, సంగే సారయ్య పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్, రాసపల్లి శంకర్,అంబాల రాజారాం పట్టణ కార్యదర్శి,లింగంపల్లి రాజు మండల అధ్యక్షుడు,తుంగపల్లి వెంకటేశ్ సీనియర్ నాయకులు,నాతరి భీమయ్య సీనియర్ నాయకులు,చిలుక పోషం తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు...

# ఘనంగా జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** భారత దేశంలో ఏ ప్రజా కాంక్ష కైనా బాబా సాహెబ్ అంబేద్కర్ దానికి మద్దతుగా రాజ్యాంగం వ్రాసారు అంటే భవిష్యత్ ఉద్యమాలను ముందే ఊహించడం లో బాబా సాహెబ్ ని మించి ఇంకొకరు లేరు అంటే అతిశయోక్తి కాదు . తెలంగాణ ఉద్యమానికి వెన్ను దన్నుగా ఉన్న భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 భారత దేశములో 29 వ రాష్ట్రం గా తెలంగాణా అవిర్భవి%శీ%చేల చేసింది. ఎన్ని త్యాగాలు ఎన్ని ఉద్యమాలు తెలంగాణ లో చేసినా బాబా సాహెబ్ అంబేద్కర్ గారు ఆర్టికల్ 3 లో రాష్ట్రాల విభజన అంత సులువు చేసి ఉండక పోతే తెలంగాణా పొందేవారిమి కాదన్నది అక్షర సత్యం .

**తెలంగాణ ఉద్యమ చరిత్ర – బాబా సాహెబ్ ఆలోచన :** భారత దేశము స్వాతంత్రం నాటికి ఈ దేశములో రెండు విభాగాల పరిపాలన ఉండేది .%అ%) బ్రిటిష్ ఆదీనం లో ఉన్న పాలన సంస్థానాలు గా ఉన్న పాలన సుమారు 600 సంస్తానాలు ఈ దేశములో ఉండేవి అందులో ఒకటి నిజాం నవ్వు ఏలుబడి లో ఉన్న హైదరాబాద్ సంస్థాన. తెలంగాణ ప్రాంతం నిజాం ఏలుబడి లో ఉన్న సమయం లో కూడా బ్రాహ్మణీయ వ్యవస్థ ఆదీనం లోని కుల వ్యవస్థ ఉండేది .జాగిర్దారు లు ,పట్వారీలు పటేల్ లు గా ఈ నిజాం ఏలుబడి లో ఆదిపత్య కులాలకు చెందిన వారు ఉండేవారు . ఈ నిజాం ఏలుబడి లో ఉన్న భూమి మొత్తఃమ కూడా జమిందారుల దగ్గర ఉండేది .వెనక బడిన కులాలను ఆదిపత్య కులాలను చాకిరి చేయిన్చుకోనేవారు .దళిత కులాల వారిని మాత్రం బానిసలుగా అంటరాని వారుగా చూసే వారు ,జమిందారులు ఈ నిజాం కి కప్పం కట్టడం వలన నిజాం ఈ విషయాలపై అంత పట్టించుకునే వారు కాదు అన్నది నిజం . 1947 తరువాత జరిగిన పరిణామాల నెపత్యం లో 1955 లోమొదటి %హా=జ% ని వేయడం జరిగింది .అది ఒకే బాష మాట్లాడే వారికి ఒకే రాష్ట్రం గా ఉండాలన్న ప్రాతిపాదిక న జరిగింది . 1952 , 15 డిసెంబర్ నాడు గాంధేయవాది పొట్టి శ్రీరాములు నిరహర దీక్ష సుదీర్ఘం గా (58 రోజులు ) చేసి చనిపోవడం జరిగింది .ఈ సంఘటన భాష ప్రాతిపాదిక రాష్ట్రాలకు భాటలు వేస్తూ 1956 నవంబెర్ ఒకటి నా హైదరాబాద్ రాష్ట్రం మరియు ఆంధ్ర రాష్ట్రం ఒకే రాష్ట్రం గా జెంటిల్మెన్ ఒప్పందం తో ఒకే రాష్ట్రం గా మారాయి .కాని 1955 లోనే బాబ్ సాహెబ్ గారు భాష ప్రాతిపదిక రాష్ట్రాలు ఒక కుట్రని. బాబా సాహెబ్ గారు 1955 లో "%ûనూఖ+ûూ ాచీ ా×చీ-+ఖ×ూ×జ ాూూజుూ%" అనే బుక్ వ్రాసారు మీకు అది ఇప్పుడు పిడిఎఫ్ లో గూగుల్ లో కూడా దొరుకుతుంది .అందులో క్లుప్తంగా గట్టిగ చిన్న రాష్ట్రాలను కాంక్షించారు .1955 లోనే బాబా సాహెబ్ హైదరాబాద్ రాష్ట్రం లో ఉన్న ఒక్క కోటి జనాభా ప్రత్యేక రాష్ట్రం గా ఉండాలి అని కాక్షించారు .ఉత్తర్ ప్రదేశ్ ని ,మహారాష్ట్ర ని కూడా రాష్ట్రాలుగా విభజించాలి అని చెప్పారు .ఇవన్ని చెబుతూనే తను అర్టికల్ 3 వలన చిన్న రాష్ట్రాల ఏర్పాటు అ0త సులువుగా పార్లమెంట్ లో బిల్లు అయ్యేలా చేసాను అని ఆబుక్ లో చెప్పడం జరిగింది

**.ఆర్టికల్ 3**

1 చిన్నరాష్ట్రాలు ఏర్పాటు ....
2 ) ముజు వాణి ఓటుతో రాష్ట్రాల ఏర్పాటు
3) రాష్ట్ర అసెంబ్లీ లా ఆమోదం ప్రహసనమే
4 ) మొత్తం సభ్యులలో ఒక్క వోటు తో రాష్ట్ర ఏర్పాటు
5 ) చేయ్యిత్తి లెక్కపెట్టిన చాలు రాష్ట్రాల ఏర్పాటు .
6 ) రాష్ట్ర సరిహద్దుల నిర్ణయం అదే రోజు .
7 )లోక్ సభ లో బిల్లు అయిన తరువాత రాజ్య సభలో ప్రహసనమే
8 ) బిల్లు కి రాష్ట్ర పతి ఆమోదం తో రాష్ట్రం ఏర్పాటు .....అసెంబ్లీ లో తీర్మానం అవసరమే లేదు .

బాబా సాహెబ్ అంబేద్కర్ గారు ఈ దేశం ఇండియా సంయుక్త రాష్ట్రాలుగా ఉండాలి అని కాంక్షించారు .అలా అయితే పరిపాలన ప్రజల వద్దకు వెళుతుంది .దానివలన అణగారిన వర్గాల ప్రజలు



,అంటరాని కులాలుగా పిలువబడ్డ ప్రజలకు పరిపాలన దగర అవుతుంది అని అనుకున్నారు.పల్లెలు తొ0దరగా పట్టణీకరణ చెందితే కొంత అస్పృశ్యత కూడా తగ్గే అవకాశాలు ఉంటాయి అని అనుకున్నారు. సుమారు రెండు కోట్ల జనాభాకు ఒక్క రాష్ట్రం ఉండాలి అన్నది ఆయన ఆలోచన .ఉద్యమాల తెలంగాణ ,అమరుల తెలంగాణా ఇది బాబా సాహెబ్ తెలంగాణా అన్నది అక్షర సత్యం . బాబా సాహెబ్ ఈ తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ0 రోజు గుర్తించుకుంటూ నివాళులు అర్పిద్దాం .

# పెద్ద పులి భయాందోళనకు గురవుతున్న ప్రజలు

**యర్రగొండపాలెం జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని దట్టమైన నల్లమల పరిసర అటవీ ప్రాంతంలోని గంజివారిపల్లి,కొలుకుల గ్రామాల మధ్య ఉన్న అటవీ ప్రాంతాల్లో పెద్ద పులి సంచరిస్తోందని గత వారం రోజులుగా పొలాలకు వెళ్లే రైతులకు ఏదో ఒక సమయంలో పెద్ద పులి కంట పడుతుందని ఆ గ్రామాల ప్రజలు అంటున్నారు.దీంతో ముఖ్యంగా రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.అడవిని విడిచి గ్రామాల బాట పట్టిన పెద్ద పులి గురించి అటవీ శాఖాధికారులకు తెలపడంతో వారు కూడా అప్రమత్తమయ్యారు. గంజివారిపల్లి, వెంకటాద్రిపాలెం రోడ్డులో ఒక పెద్ద పులి రోడ్డును దాటుతున్న దృశ్యాన్ని ఒక వ్యక్తి చేశారని తెలుస్తోంది. వెంటనే అటవీ శాఖాధికారులకు సమాచారం. అందించడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకొని పులుల జాడ కోసం అన్వేషణ మొదలుపెట్టారు.ఈ ఘటనకు మునుపు మూడు రోజుల క్రితం అదే ప్రాంతంలో ఓ అడవి పందిని పులి వేటాడినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు.ఇది పులి సంచారం నిజమేనని సూచిస్తున్న సంకేతంగా భావిస్తున్నారు.నల్లమల అడవికి అతి సమీపంలో ఉన్న గంజివారిపల్లి గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.రైతులు పొలాల్లో సాగు పనులు ప్రారంభించాల్సిన సమయం ఇదే కానీ పెద్ద పులి భయంతో వారు ఉదయాన్నే భయభయంగా పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. మేము జీవనం గడిపేది పొలాల్లోనే. అలాంటప్పుడు పులి భయంతో వెళ్ళలేని స్థితిలో ఉన్నాం అంటున్నారు. అధికారులు వెంటనే చర్యలు



తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.పులి అడవిలోనే ఉంటే మాకు ఇబ్బంది లేదు.కానీ అది మా గ్రామల శివారుల్లో తిరగడం భయంకరంగా ఉంది.మా పిల్లలు బడికి వెళ్ళలేరు.మహిళలు పనికెళ్ళలేరు.వెంటనే పులిని పట్టుకొని తిరిగి అడవిలోకి పంపాలని లేదా ఇతర రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు అటవీ శాఖ అధికారులను కోరుతున్నారు.ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు.ప్రత్యేక గస్తీ బృందాలు నియమించి పులి సంచార ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.ప్రజల భద్రత మాకు అత్యంత ప్రాముఖ్యం.అవసరమైతే డ్రోన్ కెమెరాల సహాయంతోనూ పులి సంచారాన్ని గమనిస్తాం. గ్రామ శివారుల దాకా పులి రాకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ



సందర్భంగా గంజివారిపల్లి అటవీ శాఖ క్షేత్రాధికారి ఎస్ వి సుబ్బారావు మాట్లాడుతూ గ్రామస్తులు రాత్రివేళలు తప్పక ఇంట్లోనే ఉండాలన్నారు.ఒంటరిగా అటవీ ప్రాంతానికి వెళ్లకూడదని చెప్పారు. చిన్నారులను ఒంటరిగా బయటకు పంపొద్దని సూచించారు. అనుమానాస్పదంగా చుట్టుపక్కల ఎక్కడైనా పులి సంచరిస్తున్నట్లు కనబడితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ పులి వేలిముద్రలను సేకరిస్తున్నామని తెలిపారు.తమ రేంజ్ పరిధిలో 16 పులులు ఉన్నాయని చెప్పారు. అయినా ప్రజలు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని వివరించారు. పులుల వల్ల గ్రామస్తులకు ఎలాంటి అపాయం కలుగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు

# 28/1లో భూమిలో పరిశీలన



**యర్రగొండపాలెం జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పంచాయితీ పరిధిలోని పుల్లలచెరువు రోడ్డులో రాళ్లవాగుకు అనుకొని ఏర్పాటు చేసిన ప్రభుత్వ పార్కు, ప్రైవేటు వెంచర్లలో ఉన్న సర్వే నెంబర్ 28/1లో గల భూమిలో 1.50 ఎకరాలు ప్రభుత్వమే పార్కుకు కేటాయించింది. మిగతా స్థలాన్ని ప్రైవేటు వెంచర్ యజమానులు ఆక్రమించుకొని పూర్వీకుల నుంచి తమ ఆదీనంలో ఉన్న ఆ భూమిని తమకు దక్కకుండా అన్యాయం చేశారని యర్రగొండపాలెం పట్టణంలోని తూమాటి సాలమ్మ గుర్రం లక్ష్మీ నారాయణ అనే వారు ఒంగోలులో జరిగిన మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా దృష్టికి తీసుకెళ్లి పలుసార్లు ఆర్జీలు అందజేశారు. పూర్వీకుల నుంచి తమ స్వాదీనంలో ఉన్న సర్వే నెంబర్ 28/1లో ఉన్న ప్రభుత్వ భూమిని తమకు స్వాదీనం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పలువురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సైతం వచ్చి కొలతలు వేసి ప్రభుత్వ భూమి ఆన్యాక్రాంతమైనట్లు జిల్లా కలెక్టరుకు నివేదిన అందించారు. ఈ నేపథ్యంలో సోమవారం తహశిల్దార్ డి మంజునాథరెడ్డి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బందితో కలిసి వెళ్లి అన్యాక్రాంతమైన భూమిని పరిశీలించారు. బాధితులతో మాట్లాడారు. రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంజునాథరెడ్డి మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు జిల్లా సర్వే డిపార్ట్మెంట్ వారి సహకారంతో మరోసారి అన్యాక్రాంతమైన భూమికి కొలతలు వేయించి అది. ప్రభుత్వ భూమి అని తేలితే స్వాధీనం చేసుకుంటామని ఆయన తెలిపారు. ఆయన వెంట మండల సర్వేయర్ సైదారావు, సర్వేయర్లు వేమారెడ్డి, రవితేజ, సాయి కృష్ణ, రెవెన్యూ సిబ్బంది బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఉద్యోగికి సన్మానం

## ఐసీడిఎస్ ఉద్యోగి అక్కయ్య కు ఘనంగా






**సన్మానం.కొయ్యూరు, అల్లూరి జిల్లా జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** ఐసిడిఎస్ కార్యాలయంలో సుధీర్ఘకాలం పనిచేసి అందరి మన్ననలూ పొంది పదవి విరమణ గావించిన దూరి అక్కయ్య సేవలు మార్చువలేనివని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి లు విజయకుమారి, చింతపల్లి పి వో రమణీ, ఎంపీపీ రమేష్ బాబు లు కొనియాడారు. కొయ్యూరు మండలంలోని ఐసిడిఎస్ కార్యాలయ అటెండర్ గా 42 సంవత్సరాల పాటు సుధీర్ఘ కాలం పనిచేస్తూ పదవీ విరమణ గావించిన దూరి అక్కయ్య ను సోమవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం లో సిడి పిఓ లు విజయకుమారి, రమణీ,ఎంపీపీ బడుగు రమేష్ బాబు, సూపర్డెంటెంట్ సదాశివం తదితరులు ఆయనను దుశాలువలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సన్మాన సభలో పి వో విజయకుమారి మాట్లాడుతూ అక్కయ్య మాట కటువు అయినా.. మనస్సు మాత్రం మృదువు అయిన వాడే అని కొనియాడారు. ఐసిడీఎస్ శాఖలో చింతపల్లి, కొయ్యూరు లలోనే సర్విస్ పూర్తి చేసుకునీ నేడు పదవి విరమణ చేస్తున్న అక్కయ్య శేష జీవితం ఆయురారోగ్యాలతో సాగాలని కోరుకుంటూ అతనికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికార్లు ప్రవీణ్, భాను, శేఖర్, శేష పలువురు సిబ్బంది, సూపర్వైజర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**ముువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**

**హాజరైన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది**





**బెల్లంపల్లి జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ%ం%పీజీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

**భాగస్వామ్యం.. బాధ్యతాయుతం..**

ఎంతోమంది మహానేతల ఉద్యమాల ఫలితంగా...అమరవీల ప్రాణ త్యాగాలకు ప్రత్యేకగా...ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు మన సొంత ఫలాలను మనకు అందిస్తోందని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలియజేశారు.త్యాగాల పునాదులపై ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో భాగస్వామ్యం అవడం అనేది తెలంగాణలో పుట్టిన ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.కళాశాలలో నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు, అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

**విద్యార్థులు తరగతులకు హాజరు కావాలి**

జూన్ 2వ తేదీ నుండి డిగ్రీ 3 మరియు 5 సెమిస్టర్ల తరగతుల ప్రారంభమయ్యాయని... అదేవిధంగా ఇక్కడ నిర్వహిస్తున్న పీజీ తరగతులను కూడా ప్రారంభిస్తున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్,వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి,ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ బొంకూరి ప్రవీణ్ కుమార్,అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు,బోధనతర సిబ్బంది పాల్గొన్నారు...

# భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ అభిర్భావ దినోత్సవ వేడుకలు




**బెల్లంపల్లి జూన్ 02(అఖండ భూమి న్యూస):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి పట్టణ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని పట్టణ కార్యదర్శి ఆడెపు రాజ మౌళి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ బొల్లం పూర్ణిమ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి గార్లు మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమంలో ఎందరో విద్యార్థులు,యువకులు , కార్మికులు,ఉద్యోగులు విరోచితపోరాటాలు చేశారు.ఆత్మార్పణ చేసుకొని చనిపోయారు.వారి ఆత్మ త్యాగంతో తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాం.కానీ తెచ్చుకున్న తెలంగాణలో నీళ్లు నిధులు మన ఉద్యోగాలు గురించి తెచ్చుకున్నాం అవన్నీ నెరవేరక దొరల గడీల పాలనకు అవకాశ నిచ్చింది.కెసిఆర్ తెలంగాణ ప్రజలను దగాచేస్తూ పది సంవత్సరాల ప్రభుత్వాన్ని నడిపించి తెలంగాణను అన్ని విధాల దోచుకొని దివాలి తీసిన రాష్ట్రంగా మలిచాడు,కమిషన్ల గురించి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టితే నాణ్యత లేక ప్రాజెక్టు బీటలు వారింది.ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వము ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని బెల్లంపల్లి పట్టణంలో సింగరేణి క్వార్టర్లలో నివసిస్తున్న వారందరికీ మరియు 170పిపి ల్యాండ్ లో నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారికి ఇవ్వాలని అలాగే రాజీవ్ యువ వికాస్ స్కీమ్ అప్లై చేసుకున్న వారందరికీ లోన్ మంజూరు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక అంబేద్కర్ మండల పార్టీ కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ జిల్లా సమితి సభ్యులు డిఆర్ శ్రీధర్, ఏవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్,పార్టీ నాయకులు బొంకూర్ రామచందర్ కుందేళ్ళ శంకర్ బండారి శంకర్ ఉప్పుల శంకర్ తిరుమల రాయమల్లు గార్లు పాల్గొన్నార...

## అరుణాచలశివా అధ్వర్యంలో

# ప్రతి సోమవారం అన్నదానం కార్యాక్రామాలు




**యర్రగొండపాలెం జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పేరుమాల్ల మల్లికార్జున ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు . సోమవారం రోజు ఎర్రగొండపాలెం మార్కాపురం మెయిన్ రోడ్ లో కిరణా దుకాణం వద్ద అన్న దానం చేయటం జరిగింది. సోమవారం రోజు అన్న దానం సహకారం చేసిన దాతలు పగిడి.శివంజినేయులు బోయలపల్లి గ్రామం, ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ప్రాజెక్టు కటిక పేదరికంలో ఉన్న వ్యక్తికి అండగా,ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,






**సున్నిపెంట జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంట,ప్రాజెక్టు హాస్పిటల్ లో ఓ కటిక పేదకి రికంలో ఉన్న వ్యక్తికిఅండగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,గత నాలుగు సంవత్సరాల,గా సొంత ఇల్లు లేకపోవడంతో ప్రాజెక్ట్ హాస్పిటల్ లో ఒంటరిగా ఉంటూ సున్నిపెంట హాస్పటల్లో వైద్యం పొందుతున్నాడు ఆ వ్యక్తి పేరు సుబ్బారావు ఈ వ్యక్తికి ఒక కాలు పూర్తిగా లేక పోవడం ఈ వ్యక్తికి షుగర్ వ్యాధి ఉండడంతో కర్రల సహకారంతో కొంతవరకు నడిచేవాడు గత కొంతకాలంగా ఈ వ్యక్తికి ఆకాలే మళ్లీ విరగడంతో ఆ వ్యక్తి మెరుగైన వైద్యం పొందేటందుకు సహాయం చేసే వారు లేకఈ పేషంట్ కి వెనక ముందు ఎవరు లేకపోవడంతో సున్నిపెంట ప్రాజెక్టు వైద్య శాల వైద్యుల, సహకారంతో వైద్యం పొందుతూ కాలం వెళ్లదీసే వాడు వైద్యశాలకు కి వచ్చి పోయేవారు చేసే దానధర్మానాలు తీసుకొని జీవించేవాడు సున్నిపెంట వైద్యశాలకు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ఆకస్మిక తనిఖీకి వచ్చిన సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,ఆ పేషెంట్ గురించి తెలియ చెప్పగాఆ మెరుగైనవైద్యం కొరకు సున్నిపెంట ప్రాజెక్ట్ హాస్పిటల్ నుండి బయటకు తరలించాల్సిందిగా బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ఆయన ఆదేశాలు ఇచ్చారు ఈ సందర్భంగా బుడ్డా ఆయన సొంత ఖర్చులతో ఆ పేషెంట్ ని, మెరుగైన వైద్యం కోసం సుబ్బారావును ప్రకాశం జిల్లా మార్కాపు రానికి అంబులెన్సో పేషెంట్ ను తరలించారు ఈ వ్యక్తికి సహాయం కొరకు ఎన్డీఏ కూటమి నాయకులు అతనితో పాటు వెళ్లారు

అఖండ భూమి

మంగళవారం 03-06-2025

# చెరువుల్లో జలకళ

హర్షంలో మండల రైతాంగం.



**వేపాడ జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** ఈ ఏడాది రుతుపవనాలు ముందుగానే రావడంతో వాతావరణం అనుకూలించి గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో రైతుల అయకట్టు చెరువులు నిండడంతో జలకళగా మారాయి. ఈ మేరకు మండల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా ప్రతి ఏడాది ఖరీఫ్ పంటలకు ముందు రైతులు అపరాలను పండించి వాటి ఆదాయంతో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులు వేసే వరి నాట్లకు ఉపయోగపడేవని కానీ ఈ ఏడాది వర్షాలు ముందుగా రావడంతో నువ్వు చేలు, పెసర చేలు, తదితర అపరాల పంటలన్నీ పూర్తిగా వర్షాలకు నాశనం అయిపోయాయి. అలాగే ఖరీఫ్ వరి నారు వేసుకునేందుకు ఈ మధ్యన కురిసిన భారీ వర్షాలకు చెరువుల్లో నీరు పుష్కలంగా ఉండడం వలన వరి నారుకు ఇబ్బంది లేకుండా ఉబాలాలకు సిద్ధమవ్వచ్చని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు కాకరపాడు లో కుట్టుమిషన్లు శిక్షణ ప్రారంభం.

మాజీ ఎమ్మెల్యే మరియు నియోజక వర్గ ఇంచార్జీ గిడ్డి ఈశ్వరి హాజరు .



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం కాకరపాడు లో ఈ నెల 3 వ తేదీన ( మంగళవారం) ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మరియు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ప్రారంభించనున్నట్టు మండల టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు తెలిపారు. బి సి కార్పొరేషన్ సంస్థ నుంచి మహిళలకు కల్పిస్తున్న ఈ స్వయం ఉపాధి కల్పనతో కల్పిస్తున్న "కుట్టుశిక్షణ" కార్యక్రమం నకు మండల పరిధిలో 120 మంది మహిళలు ఈ శిక్షణ పొందనున్నట్టు ఆయన తెలిపారు. మూడు నెలల పాటు ఈ కుట్టు శిక్షణ ప్రభుత్వ పరంగా బి సి కార్పొరేషన్ సంస్థ ఆధ్వర్యంలో అందజేస్తున్నట్టు తెలిపారు. పాడేరు టీడీపీ ఇంచార్జీ గిడ్డి ఈశ్వరి ముఖ్య అధితిగా హాజరవుతున్న ఈ కార్యక్రమానికి కొయ్యూరు మండల టీడీపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మహిళలు విధిగా హాజరై విజయవంతం చేయాలని కొయ్యూరు మండల టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ వైద్య మెడికల్ కళాశాల అంటే ఒక వ్యాపారమా

తక్షణమే మెడికల్ కళాశాల పనులు కొనసాగించాలి.

మెడికల్ కళాశాల పై కూటమి ప్రభుత్వం నిర్లక్షం వీడలి.

విద్యార్థి సంఘాలు డిమాండ్.



**జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి %ూణుూా% రాష్ట్ర నాయకుడు తిరుమలేష్, %ణుూఖీ% జిల్లా అధ్యక్షుడు దనాపురం ఉదయ్ %ూూూా% రాష్ట్ర అధ్యక్షుడు రాజు %ూూూా% రాష్ట్ర కార్యదర్శి శివ ప్రసాద్ గౌడ్ %ూణుూా% డివిజన్ కార్యదర్శి శివ మాట్లాడుతూ..... ఆదోని మెడికల్ కళాశాల అర్ధాంతరంగా పనులు నిలిపేసి ఈ కూటమి ప్రభుత్వం 66 సంవత్సరాలకు లీజుకి ఇస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.... పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్య ప్రజలకు సరైన వైద్యం అందుతుందనే ఉద్దేశంతో గత వైఎస్ఆర్సిపి హాయంలో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఈ కూటమి ప్రభుత్వం విద్యార్థుల కడుపులు కొడుతూ ప్రైవేట్ పరం చేస్తూ %ూూూా% పద్ధతిలో కొనసాగిస్తామని నిర్ణయం తీసుకుంటున్నటువంటి పరిస్థితి ఏర్పడింది.. ఇప్పటికైనా ప్రజలను విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ అధీనంలోనే వైద్య మెడికల్ కళాశాలను కొనసాగించాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాము..

## పుల్లల చెరువు లో ఆర్టీసీ ప్రాంగణం అభివృద్ధికి సహకరించండి






**పుల్లల చెరువు జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** సోమవారం మార్కాపురం పట్టణంలోని వివేకానంద పీఠం నందు జరిగిన భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నెల్లూరు జోనల్ ఆర్టీసీ చైర్మన్ సురేష్ రెడ్డి పుల్లల చెరువు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నారు రామేశ్వర్ రెడ్డి పులల చెరువు ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణ అభివృద్ధికి సహకరించాలని అర్జీ ఇవ్వడం జరిగింది.. ఈ సందర్భంగా నారు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పుల్లలచెరువు ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో సరి అయిన వసతులు కూడా లేవని దూర ప్రాంతాల నుండి ప్రయాణించే మహిళలు మల మరియు మూత్ర విసర్జన చేసుకోవడానికి కనీసం బాత్రూములు కూడా లేవని, వర్షాకాలంలో ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం మొత్తం బురదమయం అవుతుందని, దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు మంచినీటి సౌకర్యం కూడా లేదని వారు తెలియజేశారు.. ఈ సందర్భంగా నెల్లూరు జోనల్ ఆర్టీసీ చైర్మన్ సురేష్ రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగింది, వారు అధికారులతో మాట్లాడి ప్రయాణ ప్రాంగణం అభివృద్ధికి కృషి చేస్తానని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరాంజి యాదవ్, శ్రీరాములు,బ్రహ్మారెడ్డి ,వెంకటరెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ గుండాలమ్మ పైడమ్మ పేరంటాలు శ్రీకృష్ణ స్వాముల విగ్రహ ప్రతిష్టలు

భారీ అనుసమారాధన

ప్రత్యేక ఆకర్షణగా భక్తి గీతాంజలి కార్యక్రమం

కేరింతల నడుమ డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం







**వేపాడ జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని జాకేరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ గుండాలమ్మ పైడమ్మ పేరంటాలు,అలాగే శ్రీ కృష్ణ స్వామిల వారి ఆలయాలతో పాటు విగ్రహ ప్రతిష్టా కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు అప్పలనాయుడులు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మొదటి రోజు ఆదివారం ఉదయం నుండి గణపతి పూజతో పాటు,పూజాధి కార్యక్రమాలు, అగ్ని ప్రతిష్ట హెూమాలు,కలిశా ప్రతిష్ట,జలాధివాసం,క్షీరాధివాసం నిర్వహించారు.అలాగే సాయంత్రం 4 గంటల నుండి జాకేరు వారిచే తప్పుడు గుళ్ళు రైవాడ వారి వారిచే చిడతలు ప్రదర్శనల నడుమ కలిశాలు ఊరేగింపు నిర్వహించారు. అలాగే 2వ రోజు సోమవారం ఉదయం 6గంటల నుండి పూజా కార్యక్రమంలు 9గంటల నుండి శ్రీ కృష్ణా రుక్మిణి కళ్యాణం,మధ్యాహ్నం12 గంటల నుండి భారీ అన్న సమరాధన నిర్వహించగా గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటల నుండి విశాఖపట్నం అగనంపూడి వారిచే ఏర్పాటుచేసిన శ్రీ భక్తి గీతాంజలి (సర్వ దేవతామూర్తుల సంకీర్తనలు)ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అలాగే రాత్రి 8 గంటల నుండి బాలు రైడర్స్ విశాఖవారితో పల్సర్ బైకు ఝాన్సీ పొట్టి రమేష్ డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం నిర్వహించగా యువతను కేరింతలు కొట్టించింది.అలాగే రాత్రి 11గంటల నుండి అర్జాపురం వారిచే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చరిత్ర పాట రూపంలో నిర్వహించి వృద్ధులనుతరింపజేసింది.ఈకార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామస్తులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా టైడల్ లాక్ వద్ద మాంసం విక్రయాలు చోద్యం చూస్తూ మామూళ్ల మత్తులో మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి

రామకృష్ణా?



**యానాం జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** యానం నియోజకవర్గం టైడల్-లాక్ వద్ద ప్రభుత్వ నిబంధనలు (ట్రేడ్-లైసెన్స్,ఆహార భద్రత(ఫుడ్-లైసెన్స్), పశుసంవర్ధక శాఖ అధికారి మాంసం నాణ్యతను చూసి మోర్లువేయాలి అవేమీ లేకుండా టైడల్ లాక్ వద్ద మాంసం విక్రయాలు మామూళ్ల- నిద్రమత్తులో సంబంధిత అధికారులా?? మాంసం అమ్మే ప్రక్రియలో దుకాణదారుడు మేకలను వధించడానికి గొర్రె/మేక సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలని,దుకాణదారుడు నిబంధనలు తుంగలో తొక్కుతూ చనిపోయిన ఆరోగ్యంగాలేని గొర్రె/మేకలను వధిస్తున్నారని, వధించడానికి ముందు రాత్రి గొర్రె/మేక పోతులను తెచ్చుకొని వాటికి వాటర్ ఇంజక్షన్లు ఇస్తున్నారని,20కేజీలు ఉన్న గొర్రె/మేక వాటర్ ఇంజక్షన్‌లు ఇవ్వడం వల్ల 4 నుంచి 5 కిలోలకుపైగా అధిక బరువు ఉంటాదని వాటర్ ఇంజక్షన్లతో కోసిన తర్వాత తూకంలో వ్యత్యాసం ఉంటుందని,మేక/గొర్రె మాంసం కిలో రూ 1000 అమ్ముతున్నారని వాపోతున్న వినియోగదారులు. కనీస పరిశుభ్రత లేకుండా ఉండటం, గంటల తరబడి మాంసం వేలాడదీస్తూ విక్రయాలు చేయడం వల్ల దుమ్ము-దూళి- ఈగలు వాలడంవల్ల అపరి- శుభ్రమవుతోందని, ప్రజల ప్రాణాలతో టైడల్-లాకు వద్ద ఉన్న దుకాణదారులు వ్యాపారం చేస్తున్నారని మరోపక్క నిల్వఉంచిన మాంసం విక్రయించడం వలన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని దానికి తోడు మున్సిపల్,ఆహార భద్రత(ఫుడ్ సేఫ్టీ),పశుసంవర్ధక శాఖ అధికారులు పర్యవేక్షణ లోపం అలాంటి వ్యాపారాలకు అధికారులే మరింత చేయూత-నిస్తున్నారని ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా మాంసం విక్రయం చేస్తుంటే మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ నిద్రపోతున్నాడా? మామూళ్ల మత్తులో తేలుతున్నాడా?ఈ అధికారి ప్రజల ఆరోగ్యాలతో ఆటలా? మాంసం షాపులకు లైసెన్స్‌లు లేకపోవడం,మాంసం ఆరుబయట వేలాడదీసి విక్రయించడం,రోడ్డు ప్రక్కనే మాంసం విక్రయించడం అపరిశుభ్ర వాతావరణం,ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాంసం విక్రయించకపోతే షాపులను సీజ్ చేయాలనే విషయము మున్సిపల్ కమిషనర్ రామకృష్ణకు తెలియదా?ఖండవల్లి రామకృష్ణ మామూళ్లమత్తులో తేలుతున్నాడా?? అని బహిరంగంగా చర్చించుకుంటున్న వినియోగదారులు-ప్రజలు....సంబంధిత అధికారులు తనిఖీలు తరచుగాచేస్తే ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా మాసం విక్రయిస్తున్న వారు అప్రమత్తంగా ఉంటారని,ప్రజల ప్రాణాలకు రక్షణ ఉంటుందని,ఇకనైనా సంబంధిత మున్సిపల్, పశుసంవర్ధశాఖ, ఆహారభద్రత అధికారులు ప్రభుత్వ అనుమతులు- ఉత్తర్వులు లేకుండా టైడల్-లాక్ వద్ద మాంసం విక్రయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరారు....

# జూన్ 4 వ తేదీన రాష్ట్ర ప్రజలందరూ జగన్ వెన్నుపోటు విముక్తి దినోత్సవం గా జరుపుకోవాలి





**జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** జగన్ కి మరో పేరు వెన్నుపోటు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు జూన్ 4 వ తేదీన జరుపబోయే వెన్నుపోటు దినోత్సవాన్ని రాష్ట్ర ప్రజలందరూ రాష్ట్ర విముక్తి దినోత్సవంగా జరుపుకోవాలని శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు.

1. రాష్ట్రంలో 10 లక్షల కోట్ల పెట్టుబడుల ను లులు మాల్ అమరావతి బ్యాటరీస్ జాకీ పరిశ్రమను రాష్ట్రం నుండి తరిమేసి రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడవడం కాదా

2. యువతకు ఉద్యోగం కల్పించకపోగా గంజాయి డ్రగ్స్ రాష్ట్రంలో విచ్చలవిడిగా సరఫరా చేసి యువతను నాశనం చేసినందుకు యువతకు వెన్నుపోటు పొడవడం కాదా? మరి వాళ్లను పరామర్శించడం ప్రజలను వెన్నుపోటు పడడం కాదా3. 117 జీవో ని తీసుకువచ్చి రాష్ట్రంలో గవర్నమెంట్ స్కూల్లో చదివే ఐదు లక్షల మంది విద్యార్థులకు ప్రభుత్వ స్కూల్ నుండి గెంటివేయడం విద్యార్థులకు వెన్నుపోటు పొడవడం కాదా

4. రాష్ట్రంలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా రిక్రూట్మెంట్ చేయకుండా నిరుద్యోగులకు వెన్నుపోటు పొడవడం కాదా

5. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ఏర్పాటు చేస్తానని చెప్పి నీవు అధికారంలో ఉన్నన్ని రోజులు డీఎస్సీ ప్రకటన చేయకపోవడం విద్యార్థులకు వెన్నుపోటు పొడవడం కాదా

6.అన్న క్యాంటీన్లను రద్దుచేసి దాదాపు లక్షల మంది పేదలను ఆకలితో కడుపు మార్చడం పేదవారికి వెన్నుపోటు పడటం కాదా

7. 73 74 అమెండ్ అమెండ్మెంట్ ప్రకారం కేంద్రం నుంచి డైరెక్టా పంచాయతీకి వచ్చే నిధులను దాదాపుగా 8900 కోట్ల రూపాయలను పంచాయతీల నుంచి తీసుకొని పంచాయతీలకు వెన్నుపోటు పొడవడం కాదా

8. నాలుగు లక్షల టిట్కో ఇండ్లు లబ్ధిదారులకు ఇవ్వకుండా వాటికి నీ పార్టీ రంగు వేసి లబ్ధిదారులకు వెన్నుపోటు పడడం కాదా

9. సాగునీటి ప్రాజెక్టులను కట్టకుండా తట్టడం మట్టి వేయకుండా రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పడడం కాదా

10. 25 లక్షల మందికి ఇల్లు కట్టిస్తానన్న జగన్ నవరత్నాలు లో ఈ రత్నం గాలికి ఎగిరిపోయింది. ఇది వెన్నుపోటు పడడం కాదా

11.అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యాన్ని ఏరులై పారించి దాదాపు వేలకోట్ల రూపాయలు నీ జోబులోకి నింపుకోవడం మద్యం ప్రియులకు వెన్నుపోటు పొడవడం కాదా?12. రాజధాని విషయంలో మూడు రాజధానులు ఏర్పాటు చేస్తానని చెప్పి ఐదు సంవత్సరాల కాలం వెల్లబుచ్చి ప్రజలకు వెన్నుపోటు పడడం కాదా 13. విశాఖను భూ కబ్జాగా రుషికొండ ని బోడిగుండు రుసుకుండీగా మార్చి స్టీల్ ప్లాంట్ విషయంలో మాట మార్చిన నీవు వెన్నుపోటు పడడం కాదా14. పోలవరం తెలుగుదేశం పార్టీ హాయంలో 70% పూర్తయితే మీ హాయంలో ఉన్న 1% కూడా పూర్తవ్వకుండా రివర్స్ టెండర్లతో వెన్నుపోటు పడడం కాదా ఇలా ఐదు సంవత్సరాల కాలంలో అనేక విషయాలలో అనేక వర్గాల వారిని రాష్ట్రంలో ప్రజలందరినీ వెన్నుపోటు పొడిచి ఇప్పుడు ఏ మోహన పెట్టుకుని వెన్నుపోటు దినోత్సవం జరుపుకుంటావని గుడిసె కృష్ణమ్మ ధ్వజమెత్తారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మురళి కపటి బూత్ కన్వీనర్ మహాదేవ మాజీ ఎంపీటీసీ తిమ్మారెడ్డి, రాఘవరెడ్డి బాబురావు విజయ్ భరత్ కుమార్, ముని హనుమంతు అబ్దుల్ ఆంజనేయులు సీతారాం ఈరన్న అశోక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన యోగాంధ్ర కార్యక్రమం

ఎంపిడిఓ.సిహెచ్ సూర్యనారాయణ





**వేపాడ జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వేపాడ జిల్లా పరిషత్ హైస్కూల్లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని మండలంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న యోగాంధ్రా కార్యక్రమం నేటితో ముగిసిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్. సూర్యనారాయణ అన్నారు.అలాగే నేటి నుండి మంగళవారం నుండి గ్రామ సచివాలయం పరిధిలో సచివాల సిబ్బందిచే గ్రామస్తులకు యోగాంధ్ర శిక్షణ నేర్పించడంజరుగుతుందన్నారు. గ్రామంలో ఉత్సాహవంతులు తమ పేర్లను సచివాలయంలో నమోదు చేసుకోని యోగాంధ్ర శిక్షణకు హాజరవాలన్నారు. గ్రామ సచివాలయ పరిధిలో జూన్ 18వరకు యోగాంధ్ర శిక్షణ కార్యక్రమం,కొనసాగుతుందన్నారు.అలాగే ఈనెల 21న యోగా డే సందర్భంగా విశాఖలో జరిగే యోగాంధ్రాడేకు ప్రధానమంత్రి మోదీ హాజరవుతారన్నారు.ఈ యోగాంధ్ర శిక్షణా కార్యక్రమంలో శిక్షణ తీసుకున్న ఉత్సాహవంతులైన గ్రామస్తులు ఆ కార్యక్రమానికి హాజరవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ పి.వెంకట్రావు,పంచాయతీ విస్తరణాధికారి రవికుమార్, పంచాయతీరాజ్ ఏఈ ఆలీ, ఆయుష్ వైద్యాధికారి, పి.హెచ్ సి వైద్యాధికారి,సచివాలయ సిబ్బంది,వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## వీలుపర్తిలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం



**132 మందికి వైద్య పరీక్షలు జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని వీలుపర్తి గ్రామంలో జాతీయ అంధత్వ నివారణ సంస్థ విజయనగరం ( మిమ్స్ ఆసుపత్రి) నెల్లిమర్ల ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మేఘా వైద్య శిబిరం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ శానాపతి లీల అప్పారావు సారథ్యంలో గ్రామ సచివాలయంలో నిర్వహించిన ఈ మెగా వైద్య శిబిరంలో 132 మంది రోగులు పాల్గొనగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించగా వీరిలో 29 మంది కంటి వైద్య పరీక్షలు చేయగా 21మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. అలాగే ఆర్థోపెటిక్ వైద్యానికి మరో 5 ఐదుగురు ఎంపికయ్యారన్నారు.అలాగే ఇతర ఆపరేషన్లకు మరో ముగ్గురు ఎంపిక చేసి వీరిని ఆపరేషన్ నిమిత్తం మిమ్స్ హాస్పటల్ కు తరలించడం జరిగిందన్నారు.ఈ మెగా వైద్య శిబిరంలో ఆప్థాలజీ సీనియర్ వైద్యులు బి.తనుజ,ఎల్ స్వాతి కంటి వైద్యనిపుణులు, సీనియర్ వైద్యులు,కే.మౌనిక ఓబీజీ సీనియర్ వైద్యులు, కే లక్ష్మీ సునంద ఓబీజీ వైద్యులు, కె.భరద్వాజ్ జనరల్ వైద్య నిపుణులు, బి.సతీష్ కుమార్ జనరల్ సర్జన్ వైద్యులు, పి. సంజన జనరల్ మెడిసిన్ వైద్యులు,టెక్నీషియన్లు టి. నారాయణరావు,అశ్వంతిలు, పిఆర్వోలుఎం.నాగభూషణరావు, జె.అప్పలనాయుడులు నిర్వహించిన ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేశారు.

## నేడు శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ తల్లి పండగ మహోత్సవం



**వేపాడ జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని వావిలపాడు పంచాయతీ శివారు కడకండ గ్రామంలో మంగళవారం శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ తల్లి పండగ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్దలు యూత్ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం ఉదయం నుండి అమ్మవారికి దీప ధూప నైవేద్యలతో పాటు మొక్కలు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు.అలాగే సాయంత్రం 6 గంటల నుండి అమ్మవారి ఘటాలతో గ్రామంలో ఊరేగింపు చేసి పండుగ అనుపోత్సవం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం రాత్రి 9 గంటల నుండి శివలక్ష్మీ ఈవెంట్ విశాఖపట్నం వారిచే డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం పడు రమ్యంగా నిర్వహించబడునని గ్రామ పెద్దలు యూత్ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి



**క్రిష్ణగిరి జూన్ 2 ( అఖండ భూమి న్యూస్):** గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి బోయబొంతిరాళ్ల గ్రామ సర్పంచ్ రవి మోహన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ఎన్నికల హామీల అమలుపై సిపిఐ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయిన ఎన్నికల హామీలను అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నేటికీ చాలామంది ప్రజలకు సొంత గృహాలు లేవని, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క పేదవారిని గుర్తించి మూడు సెంట్ల స్థలం తోపాటు పక్కా గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను రాష్ట్రంలో వెంటనే అమలు పరచాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని తెలిపారు . అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల సిపిఐ కార్యదర్శి కృష్ణ ,మండల సమితి అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి, గిడ్డయ్య, మల్లికార్జున, సుంకన్న, రంగన్న, చిన్నమాదులు, రామన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల పల్లకీ ఉత్సవం







**శ్రీశైలం జూన్ 02 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం లోకకల్యాణంకోసం శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి. ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.

అఖండ భూమి

మంగళవారం 03-06-2025

# జిల్లాలో 6 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమానికి నమోదు

అన్ని కళాశాలల విద్యార్థుల నమోదు చేయించండి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా








**నంద్యాల కలెక్టరేట్ జూన్, 02 (అఖండ భూమి) :** జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమానికి 6 లక్షల మంది యోగాంధ్ర యాప్ లో నమోదయ్యారని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం యోగాంధ్ర-2025పై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమానికి 6 లక్షల మంది యోగాంధ్ర యాప్ లో నమోదు అవ్వడం జరిగిందన్నారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 8 లక్షలుగా నిర్ణయించిన నేపథ్యంలో ఇంటర్మీడియట్, మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ విద్యార్థులను యోగాంధ్ర యాప్ లో నమోదు చేయాలన్నారు. ఇప్పటి వరకే జిల్లా స్థాయి, మండల స్థాయి ట్రైనర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన ట్రైనర్లకు ఒక్కొకరికి 50 మందిని కేటాయించడం జరుగుతుందని వారికి మూడు రోజుల్లో మూడు విడతలుగా శిక్షణ పూర్తి చేయాలని నోడల్ ఆఫీసర్ ను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయిలో ఇప్పటి వరకే గెలుపొందిన వారిని మండల స్థాయికి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత నెల 31వ తేదీన శ్రీశైలం మహాక్షేత్రంలో 1500 మందితో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా మహానందిలో 7వ తేదిన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి జిల్లా అధికారులు, సిబ్బంది హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీన 75 సం.లు పైబడిన వారిని కూడా యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా జూన్ 16వ తేదీన జిల్లాలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 83 ఫిర్యాదులు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.







**కర్నూల్ క్రైమ్ జూన్ 02 (అఖండ భూమి) :** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 83 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ లో ఇంటర్ చదివిన మా అమ్మాయికి, అబ్బాయికి ఉద్యోగాలు ఇప్పిస్తామని ఫరూక్ అనే వ్యక్తి రూ. 2 లక్షల 26 వేలు తీసుకొని మోసగించారని కర్నూలు, అరుంధతి నగర్ కు చెందిన డి . ఉమాబాయి ఫిర్యాదు చేశారు.

2) కర్నూలులో ఇంటింటి సర్వే చేయించే ఉద్యోగాలు ఇప్పిస్తామని నెలకు రూ. 26 వేలు జీతం అని చెప్పి రవి, ధనుంజయ్ లు మా ఇద్దరిని నుండి రూ. 3 లక్షలు తీసుకొని మోసం చేశారని కర్నూలు సీతారామ నగర్ కు చెందిన టి . గురు పవన్ భరత్, గురు కిశోర్ వర్మలు ఫిర్యాదు చేశారు.

3) కెనడాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి హైదరాబాద్ కు చెందిన అభిలాష్ రూ. 7 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు , బుధవార పేటకు చెందిన అఖిలేష్ ఫిర్యాదు చేశారు.

4) చిట్టీల పేరుతో డబ్బులు కట్టించుకుని కర్నూలు షరీఫ్ నగర్ చెందిన హేమంత్ కుమార్, అతని తల్లి పరమేశ్వరి లు కలిసి మోసం చేశారని కర్నూలు ఆదిత్య నగర్ చెందిన శివ రాఘవాచారి ఫిర్యాదు చేశారు.

5) నా భర్త చనిపోయిన తర్వాత అత్త, మామలు నా పుట్టింటి వారు ఇచ్చిన బంగారు ఆభరణాలు, నా భర్త ఆస్తి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పిల్లల భవిష్యత్తు గురించి , నా జీవనాధారం గురించి ఆలోచించి న్యాయం చేయాలని కర్నూలు సీతారాం నగర్ కు చెందిన ఎస్. మౌలాబి ఫిర్యాదు చేశారు.

6) విడాకులు ఇవ్వకుండానే మొదటి భర్త కు విడాకులు ఇచ్చినానని చెప్పి , నన్ను పెళ్లి చేసుకొని నా డబ్బులు, బంగారం తీసుకొని నన్ను మోసం చేసి న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కర్నూలు మండలం, వెంకాయ పల్లె గ్రామానికి చెందిన అశోక్ కుమార్ ఫిర్యాదు చేశారు.

7) కర్నూలు శర్వన్ రియల్ ఎస్టేట్ కు చెందిన ఇషాద్ ఆదిత్య నగర్ లో ప్లాట్ ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకొని రూ. 5 లక్షల 50 వేలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు, అశోక్ నగర్ కు చెందిన మంజుల ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, సీఐ లు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయంలో మాటల యుద్ధం







**వెల్దుర్తి జూన్ 02 (అఖండ భూమి) :** స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు ఎల్ బండ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు పింజరి షేక్షావలి పనులు కాలేదంటూ.. తాసిల్దార్ పై వాడి వేడిగా మాటలు యుద్ధం కొనసాగింది. వీఆర్వో కృష్ణమూర్తి పనులు సక్రమంగా చేయడం లేదని తాసిల్దార్ సాక్షిగా రభస జరిగింది. దీంతో తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ ఫై, వీఆర్వో కృష్ణమూర్తి పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. తాసిల్దార్ కార్యాలయం నందు డబ్బులు ఉంటేనే పనులు జరుగుతాయని విమర్శించారు. తాసిల్దార్ కార్యాలయం నందు వీఆర్వోల సైతం ప్రజలకు పనులు చేయకుండా డబ్బు ఉంటేనే పనులు జరుగుతాయి తప్ప సామాన్యుడికి న్యాయం జరగడం లేదని విమర్శించారు.

# జూన్ 1వ తేది నుండి 30వ తేది వరకు మలేరియా మాసోత్సవాలను విజయవంతం చేయండి




క్షయ నిర్మూలనపై అందరికీ అవగాహన కల్పించండి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




**నంద్యాల టౌన్ జూన్, 02 (అఖండ భూమి) :** మలేరియాను నిర్మూలన కోసం జూన్ 1వ తేది నుంచి 30వ తేది వరకు నిర్వహించే మాలేరియా నివారణ మాసోత్సావాలు విజయవంతం చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం మాలేరియా నివారణ మాసోత్సావాలు, జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, డిఎంహెచ్ఓ వెంకటరమణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మలేరియా నివారించడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేది నుండి 30వ తేది వరకు మలేరియా నివారణ మాసోత్సావాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా పంచాయితీ రాజ్, మున్సిపల్ సిబ్బంది, పబ్లిక్ హెల్త్, ఆర్డబ్ల్యూఎస్, వైద్యాధికారులు అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రహదారి గుంతల్లో, పాత టైర్లలో, నిరుపయోగంగా ఉన్న కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. మలేరియా ప్లాస్మోడియం పరాణజీవి మంచి నీటిలో పుట్టే అవకాశం ఉన్నందున ఎక్కడా మంచి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక టీ కప్ నీటిలో కూడా మలేరియా జీవి పుట్టే అవకాశం ఉందని అందుకు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. వెక్టార్ హైజీన్ యాప్ లో ఎఎన్ఎంలు అపరిశుభ్రంగా ఉన్న ఫోటోలు అప్లోడ్ చేయడం జరుగుతుందని వాటిని ఎప్పటికప్పుడు సంబంధిత సిబ్బంది పరిష్కరించేలా చూడాలన్నారు. ఎంఎల్హెచ్పి సిబ్బంది నిర్వహిస్తున్న హెచ్2ఎస్ నీటి పరీక్షలను ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ సెక్రటరీ సమన్వయం చేసుకుంటూ అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మలేరియాను పూర్తి స్థాయిలో నివారించడానికి గాను అన్ని పిహెచ్సి కేంద్రాల్లో ర్యాపిడ్ కిట్లు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. క్షయ నిర్మూలనకు సంబంధించి రాష్ట్రంలో 2030 నాటికి క్షయ నిర్మూలన లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల మందికి టిబి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో వెయ్యి మందికి నిర్ధారణ కాగా వారికి అవసరమైన వైద్య సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి టి. బి. ముక్త్ అభియాన్ కార్యక్రమం ద్వారా టీబీ కేసులను గుర్తించి, చికిత్స అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం జాతీయ క్షయ, మలేరియా నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# ప్రజా విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించండి

జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి ఏర్పాట్లు చేయండి

పీఎం సూర్యగర్ రిజిస్ట్రేషన్స్ పెంచండి

పిజిఆర్ఎస్ కు 220 దరఖాస్తులు

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా





నంద్యాల జూన్ 02 (అఖండ భూమి) : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజాకుమారి మాట్లాడుతూ ప్రజలనుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి సమస్యకు ఖచ్చితమైన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రీఓపెన్ అయిన దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించడంతో పాటు విఐపి దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సీఎం కార్యాలయ ఫిర్యాదులను కూడ పరిష్కరించడంతో పాటు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పెండింగ్లో ఉన్న సర్వే ప్రక్రియను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రధానంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఈ నెల 5వ తేదీ నుండి ప్లాస్టిక్ రహిత వినియోగాన్ని ప్రారంభించాలని సూచించారు. అటవీశాఖ సహకారంతో జిల్లా వ్యాప్తంగా విరివిగా మొక్కలు నాటడంతో పాటు ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాలను విస్తృతం చేసి జిల్లాలో పచ్చదనం పెంపుదలకు కృషి చేయాలన్నారు. పీఎం సూర్య ఘర్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ అధిక సంఖ్యలో నమోదయ్యేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. పోర్టల్ లో వచ్చిన దరఖాస్తుల్లో 400 దరఖాస్తులకు అనుమతులు మంజూరు అయ్యాయని సంబంధిత దరఖాస్తుదారులకు రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఎల్డీఎంను కలెక్టర్ ఆదేశించారు. జనాభా నిర్వహణలో భాగంగా యువత, చంటి పిల్లల గణనీయ పెంపుదలకు ప్రభుత్వం సూచించిన తొమ్మిది ప్రశ్నలన్నిటిని క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయ సేకరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు**

బేతంచర్ల మండలం సీతారామపురం గ్రామానికి జి.వెంకటేశ్వర్లు తనకు సర్వే నెం.649/ఎలో మూడు ఎకరాల పొలం ఉందని సదరు పొలాన్ని ఆన్లైన్ లో నమోదు చేయించగలరని కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు. గోస్పాడు మండలం జిల్లెల గ్రామానికి చెందిన బి.రాజేష్ కుమార్ తనకు గ్రామంలో 1.51 సెంట్ల భూమి ఉందని రీసర్వే చేసిన సమయంలో సదరు భూమిని 1.19 సెంట్లుగా చూపడం జరిగిందని, మిగతా భూమిని కూడా రీసర్వే చేయించిన ఆన్లైన్ లో నమోదు చేయించగలరని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. నంద్యాల జిల్లా సాయిబాబా నగర్ కు చెందిన పి.లక్ష్మీదేవి తన భర్త ఆర్మీలో పనిచేసినందుకు గాను బనగానపల్లెలో సర్వే నెం.157/1లో 3 ఎకరాల భూమి భూమి ఇవ్వడం జరిగిందన్నారు. సదరు భూమిని కొంత మంది అక్రమంగా తమ పేరు మీద వ్రాయించుకున్నారని తమ పొలాన్ని తమకు ఇప్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 220 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యల నీటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలి




జూన్ ఒకటవ తేదీ నుండి 30 వ తేదీ వరకు మలేరియా నివారణ మాసోత్సవాల నిర్వహణ

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు రూరల్ జూన్ 02 (అఖండ భూమి) :** మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా మలేరియా పై అవగాహన కు సంబంధించిన వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ ఒకటవ తేదీ నుండి 30 వ తేదీ వరకు మలేరియా నివారణ మాసోత్సవాల నిర్వహణ సందర్భంగా మలేరియా తో పాటు దోమల ద్వారా సంక్రమించే ఇతర వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాపించకుండా అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో, పట్టణాల్లో నీటి నిల్వ ఉండే ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిపిఓ, మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు..వర్షా కాలం మొదలవుతున్నందున పారిశుధ్యం, నీటి ట్యాంక్ ల క్లీనింగ్, క్లోరినేషన్ ప్రక్రియలను చేపట్టాలన్నారు. డోర్ టు డోర్ సర్వే చేస్తున్న సమయంలో ఎక్కడైనా మురుగు కాలువలో నీరు బ్లాక్ అయిన పక్షంలో వెంటనే ఫోటోలను తీసి వెక్టార్ హైజిన్ యాప్ లో అప్లోడ్ చేయాలని, వెంటనే శానిటేషన్ సిబ్బందితో క్లీన్ చేయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. 0 నుండి 5 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు, గర్భవతులకు ఎవరికైనా జ్వరం లాంటివి ఉంటే వారిని దగ్గరగా ఉండే ఆరోగ్య కేంద్రాలకు తీసుకొని వెళ్లాలని కలెక్టర్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. రోడ్లు మీద గుంతలు ఉన్న చోట నీరు చేరి మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున అటువంటి చోట నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పైప్ లైన్లు లీకేజీ ఉన్న ప్రదేశాల్లో ఫ్లష్ వాటర్ లో మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున పైప్ లైన్ లీకేజీ సమస్యలు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, డిఎంహెచ్ఓ డా. శాంతి కళ, జిల్లా మలేరియా నియంత్రణ అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్జీ దారులు సంతృప్తి పొందేలా సమస్యలను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా







**కర్నూలు కలెక్టరేట్ జూన్ 02 (అఖండ భూమి) :** అర్జీ దారులు సంతృప్తి పొందేలా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..అర్జీదారుని తో మాట్లాడి అర్జీ కి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికపుడు చూడాలని చెప్పినప్పటికీ కూడా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, చూడకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు.. గూడూరు తహసిల్దార్ లాగిన్ లో 5, 6 రోజుల నుండి ఒక అర్జీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ లాగిన్ లో 6 రోజుల నుండి ఒక అర్జీ చూడకుండా ఉన్నాయన్నారు.. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పెండింగ్ లో లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 13 , కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండ ఆర్డీఓ వద్ద 8, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి వద్ద 2, స్కిల్ డెవలప్మెంట్ అధికారి, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ వద్ద ఒక అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు...

**మండల స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలలో పర్యటించండి**

మండల స్పెషల్ అధికారులు 2 నెలల్లో మండలం లోని అన్ని గ్రామాలను పర్యటించాలని కలెక్టర్ ఆదేశించారు.. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఎఫ్ పి షాపులు, వసతి గృహాలు, ఓ హెచ్ ఆర్ ఎస్ ట్యాంక్ లు శుభ్రత, పారిశుద్ధ్య%శీ%, డ్రైనేజ్ క్లీనింగ్, తదితరాలను పరిశీలించి నిర్దేశించిన ప్రొఫార్మాల్లో తనిఖీ నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు... వర్షాకాలం మొదలవుతున్నందున పారిశుధ్యం, నీటి ట్యాంక్ ల క్లీనింగ్, క్లోరినేషన్ ప్రక్రియలు ప్రతి గ్రామంలో జరిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.. గ్రామాల్లో సమస్యలు ఏమున్నా తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య మాట్లాడుతూ యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా మాస్టర్ ట్రైనర్ లు మండలాలలో ట్రైనింగ్ ఇచ్చిన వారిని వారి లాగిన్ లో మ్యాపింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559